



# విజయభాను





విశాఖపట్నం, మంగళవారం 26-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 273 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సమిష్టి పోరాటంతో

# 'ఉక్కు' సాధిద్దాం

- యువతకు ఉపాధి కల్పనలో రాజీలేని పోరాం చేద్దాం
- ఇది చట్టంలో పెట్టనక్కరలేదు
- అందరూ భాగస్వాములు కావాలి..
- రమేష్, రవి ఆరోగ్య పరిస్తితిపై సీఎం పరామర్శ
- టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు



అమరావతి: కేంద్రం దిగివచ్చేలా సమష్టిగా పోరాడి కడప ఉక్కు పరిశ్రమను సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీనేతలకు పిలుపునిచ్చారు. గాలి జనార్దన్ రెడ్డితో స్టీల్ ప్లాంట్ పెట్టించాల్సిన విషయాన్ని చట్టంలో పెట్టాల్సిన పనేముందని ఆయన ప్రశ్నించారు. కడప ఉక్కు దీక్షపై తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న సీఎం రమేష్, బీటెక్ రవిల ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లు, పార్టీ నేతలు పాల్గొన్నారు. సెయిల్ ద్వారా ఉక్కు పరిశ్రమ పెట్టిస్తామన్న విషయం చట్టంలో స్పష్టంగా ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు.

కడప యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీలేని పోరాటం చేస్తామని ఆయన స్పష్టంచేశారు. చిత్తశుద్ధితో చేసే పోరాటం ఎప్పుడూ విఫలం కాదన్నారు. వైకాపా చేసేవి మొక్కుబడి కార్యక్రమాలేనని ఎద్దేవా చేశారు. అందుకే ప్రజల్లో వాటి పట్ల స్పందన కరవైందని అన్నారు.

తాను పాదయాత్ర, నిరవధిక దీక్షలు చిత్తశుద్ధితో చేయడంతో ప్రజాదరణ పొందాయన్నారు. సొంత జిల్లా అభివృద్ధికి కూడా జగన్ అడ్డంకులు తరువాయి 2లో..

# జులై 18 నుంచి వర్షాకాల సమావేశాలు



దిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు ఆగస్టు 10న ముగుస్తాయని పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీపీఏ) సోమవారం తెలిపింది. హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సారథ్యంలో జరిగిన ఈ సమావేశంలో ఈ మేరకు తేదీలను ఖరారు చేశారు.

జులై 18 నుంచి ఆగస్టు 10 వరకు జరిగే ఈ సెషన్‌లో మొత్తం 18 రోజులు సమావేశాలు జరగనున్నాయి. అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్ కుమార్ తెలిపారు. ఈ సెషన్‌లో ట్రిపుల్ తలాఖ్ బిల్లు, ఇతర వెనకబడిన వర్గాల జాతీయ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించే బిల్లుల గురించి చర్చకు వచ్చే అవకాశమున్నట్లు కేంద్రం భావిస్తోంది.

# అతి తెలివితేటలు మోదీ దగ్గర చూపించండి



**భాజపా నేతలపై మండిపడి**

**ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమ**

అమరావతి: భాజపా నేతలు తమ అతి తెలివితేటల్ని ప్రధాని నరేంద్ర మోదీ వద్ద చూపించుకోవాలని ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఘాటుగా విమర్శించారు. ప్రాజెక్టుల నిధులు, విభజన హామీలను గురించి చేతనైతే దిల్లీలో మాట్లాడాలని.. గల్లీలో కాదని వ్యాఖ్యానించారు. పోలవరం ప్రాజెక్టు సందర్శించి లేనిపోని అవాకులు చెవాకులు మాట్లాడిన బీజేపీ నేతలు వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు.

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటివరకూ 55.73 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం నిధులు సకాలంలో ఇవ్వకపోయినా.. ప్రాజెక్టు నిర్మాణం ఆగకూడదన్న లక్ష్యంతో అప్పులు తెచ్చి మరీ నిర్మిస్తున్నామని చెప్పారు. దీనికోసం తరువాయి 2లో..

## అధికారంలోకి రాగానే

# మీ సమస్యలు పరిష్కరిస్తా

**ఆటో యూనియన్లకు వైఎస్ జగన్ భరోసా!**



వార్త 2వ పేజీలో..

## కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన జాతీయ మీడియా

- ప్రాజెక్టు నిర్మాణంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- సీఎం కేసీఆర్ సోషల్ ఇంజనీర్
- కాళేశ్వరం 19 ప్రాజెక్టుల సమ్మేళనం.. పని చేసిన కూలీలు
- 6 వేల మంది ఇంజినీర్లు, 25 వేల మంది కూలీలు

హైదరాబాద్ : ఉత్తర తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును జాతీయ మీడియా సోమవారం సందర్శించింది. ప్రాజెక్టు వివరాలను ఇంజినీర్ల బృందాన్ని అడిగి తెలుసుకున్నారు మీడియా ప్రతినిధులు. ప్రాజెక్టు సందర్శన అనంతరం నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు వివరాలను మీడియా ప్రతినిధులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు మంత్రి హరీశ్ రావు.

ముఖ్యమంత్రి కేసీఆర్ సోషల్ ఇంజనీర్‌గా మారి వ్యాప్కోస్ సంస్థ ద్వారా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని తరువాయి 2లో..

# విశాఖ వైకాపాలో పలువురికి స్థానచలనం

హైదరాబాద్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఎంవీవీ బిల్డర్స్ అధినేత ముళ్లపూడి వీర వెంకట సత్యనారాయణ నియమితులయ్యారు. విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తగా కమ్మిల కన్నపరాజు (కె.కె. రాజు)ను నియమించింది. తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లాకు చెందిన నాయకులను పార్టీలోని వేర్వేరు హోదాల్లో నియమించినట్టు సోమవారం వైకాపా ఒక ప్రకటనలో తెలిపింది.

విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తలుగా ఉన్న సనపల చంద్రమౌళి, పసుపులేటి ఉషాకిరణ్, సత్తి రామకృష్ణా రెడ్డిలను రాష్ట్ర కార్యదర్శులుగా నియమించినట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## పార్టీ నిర్ణయమే శిరోధార్యం

**అధినేత ఆశయాలకు అనుగుణంగా పని చేస్తా**

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి**



విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్తగా వైకాపా అభివృద్ధికి విశిష్ట సేవలందించిన సనపల చంద్రమౌళికి తరువాయి 2లో..




## బాలల సంపూర్ణ మానసిక, శారీరక వికాసానికి

# కృషి చేయాలి

- పిల్లల వికాసం, బాలల హక్కుల పరిరక్షణ పోస్టర్ ఆవిష్కరణ
- విశాఖ జిల్లా కలక్టర్ ప్రవణ్ కుమార్



విశాఖపట్నం: జిల్లా బాలల విభాగం మరియు శిశు అభివృద్ధి సంస్థ సంయుక్తంగా రూపొందించిన బాలల న్యాయ చట్టం 2015కు సంబంధించిన పోస్టర్‌ను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం కలిసి కట్టుగా బాలలకు సంబంధించిన వివిధ సమస్యలు, బాల్య వివాహాలను నిర్మూలించడం, బాలలపై జరిగే లైంగిక దాడులను అరికట్టడం, మానవ అక్రమ రవాణాను నిరోధించడం, భ్రూణ భ్రూణ హత్యలను నిర్మూలించడం, తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. బాలల సంపూర్ణ మానసిక, శారీరక, సాంఘిక వికాసానికి కృషి చేయాలన్నారు. ఈ సమాచారాన్ని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ వసతి గృహాలు, కార్యాలయాలు, తరువాయి 2లో..



### భద్రతా, నాణ్యత, నిర్మాణ విషయంలో

# రాజీపడేది లేదు

### సన్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాసరావు

భీమునిపట్నం : స్కూల్ భద్రతా విషయంలో, నాణ్యత, స్కూల్ నిర్మాణం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు అన్నారు. బ్లిస్‌లో స్థానిక విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్ స్కూల్ 3వ అంతస్థు ఇటీవలే పడిపోయిన సంఘటన పాఠకులకు విదితమే కాగా ఈ విషయంపై విలేకరులు అడిగితే దానికి సమాధానంగా ఆయన ఈ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా విషయంలో, నాణ్యత విషయంలో ,స్కూల్ నిర్మాణం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. ఈ విషయంపై ఇంజనీర్ ను అడిగినప్పుడు స్లాబ్ సెంట్రరింగ్ వల్ల గాని , పిల్లర్ సైడు అవడం వలన గాని ఈవిధంగా జరిగినట్లు చెప్పారని అన్నారు. ఈ స్కూల్ 2006లో కేవలం నాలుగు గదులతో ప్రారంభమయిందని . కాని అప్పటినుంచి నాకు గాని, స్కూల్‌కు గాని చెడు ప్రచారం లేదని అన్నారు.

ఎప్పుడైనా ఎవరికైనా సహాయం చేసేవిధంగా ఉంటానని ఎవరికీ అన్యాయం చేసే గుణం నాకు లేదని చెప్పారు. మా సంస్థలో సుమారు 30మంది వితంతువులు పనిచేస్తున్నారని, అలాగే బాగా చదివి ఫీజు కట్టలేని పరిస్థితిలోవున్న పిల్లలకు అన్ని సౌకర్యాలు కలిపిస్తున్నామని, అలాగే ఎవరికైనా ఏమి సహాయం కావాలన్నా మా స్కూల్ తరుపున ఎవరికైనా సహాయం అందిస్తామని ఆయన తెలిపారు. ఎవరైనా అలా వుంటే మాకు తెలియపరచాలని ఆయన సూచించారు .

# పాడి రైతులకు ఏరువాక నగదు పంపిణీ



నర్సీపట్నం : విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో మండలంలోని ధర్మసాగరం గ్రామంలో ఎంపిపి సుకల రమణమ్మ, డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ చేతుల మీదుగా 200 మంది పాడి రైతులకు రూ.2.80లక్షల ఏరువాక నగదు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ పాడి రైతులకు విశాఖ డెయిరీ అనేక సదుపాయాలను కల్పిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పాడి రైతులు సరైన పశుపోషణ యాజమాన్య పద్ధతులు ద్వారా అధజక పాల దిగుబడి పొందవచ్చునన్నారుదీ కార్యక్రమంలో డెయిరీ మేనేజర్ సిహెచ్.సత్యనారాయణ, గ్రామ పెద్దలు సుకల అప్పలనాయుడు, అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఆఫీసర్ ఎ.శివ, సూరిబాబు, సెక్రటరీ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎస్పీ గ్రీవెన్సుకు 30 ఫిర్యాదులు



విజయనగరం: జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పోలీసు సూపరిరెంటెండెంట్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్సీలో 30 ఫిర్యాదులను జిల్ల ఎస్పీ జి.పాలరాజు స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం ఆదేశాలు జారీచేశారు. బొఒడండపల్లిలో ముద్దూరు గ్రామానికి చెందిన తారకేసు తనకు ఎయిర్‌ఫోర్‌సలో ఉద్యోగం ఇప్పిస్తానని 5.25 లక్షల రూపాయలు శ్రీకాకుళంకు చెందిన మోహన్‌బాబు తీసుకుని మోసగించాడని ఫిర్యాదు చేశాడు. విజయనగరానకి చెందిన పైడిరాజు తనపోదరి తనకు చెందిన ఇంటికాగితాలు (దస్తావేజులు)తనకు తెలియకుండా దొంగతనంచేసిందని ఫిర్యాదు చేశాడు.సాలూరుకు చెందిన మణికంఠ శ్రీనివాసటెక్స్‌టైల్‌స యజమానికి 12లక్షలు అప్పుగా ఇచ్చానని అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడని ఫిర్యాదుచేశాడు. విశాఖకు చెందిన వారణాసి శ్రీకృష్ణ హాజీ సాహెబ్‌పేటలో 300 చదరపు గజాలు కపిల్‌హోమ్స్ వారు ఆక్రమించారని ఫిర్యాదుచేశాడు.

## అక్రమ ఇసుక తరలింపుపై క్రిమినల్ కేసులు తప్పవు : జిల్లా కలెక్టర్

విజయనగరం: అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠినంగా వ్యవహరించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం పార్వతీపురం గిరిమిత్ర సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాలో ఎవరి ప్రమేయం ఉన్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు ఉద్యోగం నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని, ముఖ్యంగా టాస్‌ఫోర్స్ సభ్యులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మైన్స్ అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలన్నారు. అన్ని ఇసుక రిచ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేయడం, జరుగుతుందని తెలిపారు. రైతుకులకు విత్తనాలు సకాలంలో అందించాలని సూచించారు. వీటితోపాటు మైక్రోన్యూట్రిన్సు చేపట్టాలని తెలిపారు. విత్తనాలు అందలేదని రైతులు ఎవ్వరూ ఆందోళనచెందనవసరం లేదన్నారు. అవసరమైతే సీడ్ కార్పొరేషన్ ఎం.డి.తో మాట్లాడి అదనంగా విత్తనాలు జిల్లాకు రప్పించటం జరుగుతుందని తెలిపారు. విత్తనాలు పంపిణీ చేసిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అర్హులైన రైతులకు విత్తనాలు సరరా చేయకుండా వేరెవరికైనా చేసినట్లు తెలిస్తే సంబంధిత వ్యవసాయ అధికారులను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా ఈ ఏడాది 10వేల హెక్టార్లు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఈ లక్ష్యాలు అధిగమించేందుకు ఆసక్తి కలిగి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారి ఆధార్, ఫొటోలు అప్‌లోడ్‌చేయాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అనుసంధానంతో చేపట్టిన వివిధ పనులు త్వరితగతిన పూర్తి చేసి గ్రామాలలో మౌళిక వసతులు పెంపొందించాలని సూచించారు. గ్రామాల్లో నిర్మస్తున్న సి.సి.రోడ్లు, పంచాయితీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, షాలిడ్ వేస్తు మేనేజ్‌మెంట్, స్మశాన వాటికలు, పాఠశాల ప్రహారీ గోడలు, క్రీడా మైదానాలు, ఎన్టీర్ జలసిరి క్రింద బోర్లు వేయుట, కాంపౌండ్స్ నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మీ- సేవలో చేసుకున్నదరఖాస్తులు, మీ-కోసంలో వచ్చిన దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా త్వరితగతిన పరిష్కరించాలని ఎన్నికలకు సంబంధించి ఫారం 6,7,8,8ఎ, దరఖాస్తులను ప్రతీ వారంపరిష్కరించి అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామ స్వరాజ్ అభియాన్ క్రింద 651 గ్రామాలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ఆగష్టు 15 నాటికి శతశాతం పూర్తిచేయాలని అదేశించారు. ఈ క్యాక్రమంలో జాయింట్ కలెక్టర్ -2 సీతారామారావు, జెడ్పీ సిఇఓ వెంకటేశ్వర్లు డిఆర్‌డాఎ పి.డి.సుబ్బారావు, పి.డి.డ్వామా రాజగోపాల్, పార్వతీపురం ఆర్డీఓ సుదర్శదొర ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రావికమతంలో 49,733 మంది ఓటర్లు

రావికమతం : గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ల జాబితాను అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. కొత్త ఓటర్ల జాబితాలను కూడా ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రదర్శించారు. ఆ జాబితా ప్రకారం రావికమతం మండలం ఓటర్ల సంఖ్య 49,733కు చేరింది. గత ఎన్నికల సమయంలో మండల ఓటర్ల 48,271 మంది ఉండేవారు. గతంలో కంటే 1462 మంది పెరిగారు. పురుష ఓటర్ల 24,112 మంది కాగా మహిళా ఓటర్లు 25,619 మంది, పురుషుల కంటే మహిళా ఓటర్లు 1507 మంది అధికంగా ఉన్నారు. ఇతరులు ఇద్దరు ఉన్నారు. మేజర్ పంచాయతీ కొత్తకోటలో అధికంగా 8,243 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా కవగుంట పంచాయతీలో 748 మంది ఓటర్లు ఉన్నారు. దాదాపు అన్ని పంచాయతీల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండగా తోటకూరపాలెంలో మాత్రం పురుషులు 913 కంటే మహిళా ఓటర్లు 876 తక్కువగా ఉన్నారు. మండల వ్యాప్తంగా 248 వార్డులుండగా వాటిలో అధికంగా కొత్తకోట పంచాయతీలో 16 వార్డులు, టి.అర్జాపురంలో 14 వార్డులు ఉండగా, కవగుంట, గుమ్మళ్లపాడు, మత్సవానిపాలెం, మర్రివలస, జెడ్.బెన్నవరంలో ఎనిమిదేసి వార్డుల చొప్పున ఉన్నాయి.

### 28న మర్రిపాలెంలో మంత్రి అయ్యన్న పర్యటన

నాతవరం : మండలంలోని మర్రిపాలెం గ్రామలో ఈ నెల 28న జరగనున్న ఏరువాక కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు వస్తున్నారని నర్సీపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అబ్బారావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంఆ ఇందులో వ్యవసాయాధికారులు పంటలు పండించడంతో నూతన పద్ధతులను వివరిస్తారని పేర్కొన్నారు. రైతులతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గనాలని ఆయన కోరారు

## రోడ్డుకు ఇరువైపులా పుత్‌పాత్ నిర్మాణానికి శంకుస్థాపన



నర్సీపట్నం : నర్సీపట్నంలోనే మొదటిసారిగా రోడ్డుకు ఇరువైపులా పుత్‌పాత్‌ల నిర్మాణానికి నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద వేసిన నూతన రోడ్డుకు ఇరువైపులా పుత్‌పాత్ నిర్మాణానికి ఈ మేరకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, కౌన్సిలర్లు చెరుకూరి సత్యనారాయణ, గవిరెడ్డి స్వామినాయుడు, రుత్తల కృష్ణ, గోవిందు పాల్గొన్నారు.

## పార్వతీ పురంలో వినతుల వెల్లువ



విజయనగరం: పార్వతీపురం గిరిమిత్ర సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ గ్రీవెన్స్ నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా వ్యవసాయ భూములకు పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, ఇళ్లస్థలాల మంజూరు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు, గృహనిర్మాణ సంబంధించిన బిల్లులు, ఉపాధి పథకంలో పనిచేసిన కూలీల వేతన చెల్లింపుల దరఖాస్తులు, ఫింఛన్లుమంజూరు తదితర సమస్యలపై 190 వినతి పత్రాలు వచ్చాయి.

ఈ గ్రీవెన్సులో జాయింట్ కలెక్టర్ -2 సీతారామారావు, జెడ్పీ సి.ఇ.ఓవెంకటేశ్వర్లు, డి.ఆర్.డి.ఎ పి.డి. సుబ్బారావు, డ్వామా పి.డి. రాజగోపాల్, పార్వతీపురం ఆర్.డి.ఓ సుదర్శన దొర, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జూలై 1న జాతీయ వైద్య దినోత్సవ వేడుకలు

విజయనగరం: ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో జూలై 1వ తేదీ ఉదయం 9 గంటలకు ఫోర్ట్‌సిటీ పాఠశాలలో జాతీయ వైద్య దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నామని క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం ఫోర్ట్‌సిటీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాధారణ స్థాయి నుండి బెంగాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన ప్రముఖ వైద్యులు, స్వాతంత్ర్య సమరయోధులు భారతరత్న బిధాన్ చంద్రరాయ్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలో గల 15 మంది ప్రముఖ వైద్యులతో ఒక సదస్సును ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్యవృత్తిపట్ల అవగాహన కల్పించడమే గాకుండా వారికి గల సందేహాలను నివృత్తిచేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. సమావేశంలో తొలుత పాఠశాల మేనేజింగ్ డైరక్టర్ శివతో కలసి ఆహ్వానప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పాఠశాల డైరక్టర్లు అశోక్, మధు, ప్రధాన ఉపాధ్యాయులు రవి మండా తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సమిష్టి పోరాటంతోనే‘ ‘ఉక్కు’ సాధిద్దాం

సృష్టించడం హేయమని సీఎం మండిపడ్డారు.

అందరూ భాగస్వాములు కావాలి..

ఉక్కు దీక్షలో అందరూ భాగస్వాములు కావాలని, కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే నినాదం దేశం మొత్తం ప్రతిధ్వనించాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. దీక్షకు మద్దతుగా రాబోయే 3 రోజులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలన్నారు. రేపు అన్నిజిల్లాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు, 27 నుండి ధర్నాలు చేయాలని, 28వ తేదీన దిల్లీలో ఎంపీలతో ధర్నాలు చేపట్టాలని పార్టీనేతలకు సీఎం ఆదేశించారు. ఈ పోరాటానికి రాష్ట్రంలోని ఐదు కోట్లమంది ప్రజలు సంఘీభావం తెలిపాలని కోరారు.

వారి లబ్ధి కోసమే తాత్సారం

ఆరు రోజులుగా ఆందోళనలు చేస్తున్న వారిని సీఎం చంద్రబాబు అభినందించారు. కడప ఉక్కు కోసం అనేక లేఖలు రాశామని, పార్లమెంట్‌లో పలుసార్లు ప్రస్తావించామని, ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. అయినా కేంద్రంలోని భాజాపా నేతలు మొండిగా వ్యవహరిస్తున్నారని సీఎం అన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు మెకాన్ కమిటి అనుకూలంగా నివేదిక ఇచ్చిందన్నారు. కానీ సుప్రీంకోర్టులో దానికి వ్యతిరేకంగా అఫిడవిట్ వేశారన్నారు. గాలి జనార్దన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి లబ్ధి కోసమే కేంద్రం దీనిపై తాత్సారం చేస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. భాజాపా, వైకాపా, జనసేన కుట్ర రాజకీయాలను ఎండగట్టి, ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

## అతి తెలివితేటలు మోదీ దగ్గర చూపించండి

ప్రభుత్వం 400 కోట్ల రూపాయల వడ్డీలను కడుతోందని తెలిపారు. ప్రతిపక్షాలు దండగ అని విమర్శించిన అన్ని ప్రాజెక్టులకూ జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చాయన్నారు. ప్రతిపక్ష పార్టీలు, బీజేపీ నేతల దుగ్ధ ఏమిటో అర్థం కావటం లేదని వ్యాఖ్యానించారు. టీడీపీ ప్రభుత్వాన్ని తిడుతున్న భాజపా నేతలు కన్నా లక్ష్మీనారాయణ, పురందేశ్వరి, జీవీఎల్ నరసింహారావు ఇతర రాష్ట్రాల్లోని జాతీయ ప్రాజెక్టులను పరిశీలించాలని సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన రెండో డీపీఆర్‌ను ఆమోదింప చేసుకునేందుకు జలవనరుల శాఖ అధికారులు దిల్లీ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు ముంపు మండలాలను సాధించకపోతే పోలవరం ప్రాజెక్టు సాధ్యమయ్యేదే కాదని అన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రగతిని చూడలేక, తట్టుకోలేక ప్రతిపక్ష నేత జగన్ మార్నింగ్ వాక్, ఈవెనింగ్ వాక్‌లు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

### కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన జాతీయ మీడియా

మంత్రి హరీశ్ రావు తెలిపారు. గోదావరి నది ఒడ్డున ఉన్న శివాలయం పేర కాళేశ్వరం ప్రాజెక్టు కడుతున్నామని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ ఈ ప్రాజెక్టులో తొలి బ్యారేజీ.. ఇప్పటికే 60 శాతం పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. కాళేశ్వరం 19 ప్రాజెక్టుల సమ్మేళనం అని తెలిపారు. 141 టీఎంసీల నీటిని నిలుపుకునేలా 19 రిజర్వాయర్లు, 22 లిఫ్టులు, 21 పంప్‌హౌజ్‌లు నిర్మిస్తున్నామని తెలిపారు. 139 మెగావాట్ల పంపు ఈ ప్రాజెక్టులో వాడుతున్నాం.. ఇది ప్రపంచంలోనే ఓ రికార్డు అని మంత్రి స్పష్టం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు 6 వేల మంది ఇంజినీర్లు, 25 వేల మంది కూలీలను వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు 4 కోట్ల 20 లక్షల 95 వేల సిమెంట్ బస్తాలకు గానూ 3 కోట్ల 10 లక్షల సిమెంట్ బస్తాలు వినియోగించామని మంత్రి వెల్లడించారు. 1832 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ కాలువలు నిర్మిస్తున్నాం. 1531 కిలోమీటర్ల గ్రావిటీ కాలువలు తవ్వుతున్నాం. 230 కిలోమీటర్ల మేర అండర్ టన్నెల్ నిర్మిస్తున్నామని జాతీయ మీడియా ప్రతినిధులకు మంత్రి హరీశ్ రావు వివరించారు.

### బాలల సంపూర్ణ మానసిక, శారీరక వికాసానికి కృషి చేయాలి

రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్ స్టాప్‌లు, చైల్డ్‌లైన్ మరియు మండల కేంద్రాలలో జనసాంద్రత ఉన్న ప్రదేశాలలో పోస్టర్లను ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో జె.సి.-2 డాక్టర్ సిరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ వైకాపాలో పలువురికి స్థానచలనం

ఉత్తర నియోజక వర్గ సమన్వయకర్త నుండి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంపై అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని సనపల చంద్రమౌళి తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గంలో తనకు చోటు కల్పించడంతో వైకాపా అభివృద్ధిలో మరింత బాధ్యత పెరిగిందని చంద్రమౌళి అన్నారు. తాను రాజకీయాలలో వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగేందుకు సహకరించిన ప్రతీ వైకాపా కుటుంబ సభ్యునికి రుణపడి ఉంటానని ఆయన అన్నారు. జగనన్న చేస్తున్న ప్రజా సంకల్ప యాత్రకు ఎనలేని స్పందన లభిస్తోందని, ఇదే స్ఫూర్తితో పార్టీ కోసం మరింత కష్టించి పని చేసి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని చంద్రమౌళి తెలియజేశారు.

# నాట్యకళ నా ఊపిరి

- విద్యార్థినులను నాట్యమణులుగా తీర్చిదిద్దుతా
- 1500కు పైగా నృత్య ప్రదర్శనలు
- ఎన్నో అవార్డులు, రివార్డులు - ఎంతో మందికి ఉచిత శిక్షణ

**కళాకారిణి విజయవేణి**



విశాఖపట్నం : నాట్యకళే నా ఊపిరి అంటున్నారు విశాఖ సిరిపుర వాసి అయిన కొమ్మనబోయిన వెంకట విజయవేణి. ఈమె డాక్టర్ వి.ఎస్. కృష్ణ కళాశాలలో నృత్య అధ్యాపకురాలిగా పని చేస్తూ శిష్యులందరకూ నృత్య కళలో విశేష అధ్యయనం చేయిస్తున్నారు. నృత్యం కళపట్ల ఈమెకున్న అంకిత భావమే ఇందుకు ఉదాహరణ. చినవాల్తేరులో నృత్య కళాశాల ప్రారంభించి ఎందరో ఉత్తములైన కళాకారులను తయారు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి వివిధ కార్యక్రమాలలో నృత్యప్రదర్శనలు జరిపారు. శిషులను కూడా ఉత్తమోత్తములుగా తీర్చిదిద్దారు. విశాఖకు వచ్చిన పలువురు ముఖ్య నాయకుల వద్ద విశిష్ట పేరు ప్రఖ్యాతులు గడించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు ఆంధ్రా యూనివర్శిటీ కులపతి ఆచార్య జి. నాగేశ్వరరావు తదితర పెద్దల వద్ద సాంస్కృతిక ప్రదర్శనలు అందించి వివిధ బహుమతులను విశేషంగా అందుకున్నారు. చాలా సందర్భాలలో న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. బహుదా ప్రశంసనీయురాలైన ఈమె గురించి ఎంత చెప్పినా తక్కువే. నాట్య కళపై ఎక్కువ మక్కువ చూపిస్తున్న ఆమె అభినందనీయురాలు.

## జాప్యాన్ని నివారించండి
## వికలాంగ ధృవీకరణ పత్రాలు జారీచేయండి
### అధికారులను కలిసిన సిఆర్‌పిఎఫ్ ప్రతినిధులు



విశాఖపట్నం: జాప్యాన్ని నివారించి వికలాంగులకు ధృవీకరణ పత్రాలను సత్వరమే జారీచేయాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వికలాంగ విద్యార్థుల తల్లిదండ్రులతో జిల్లా అధికారులైన జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్-2 డా. సిరి కి వినతిపత్రం అందించారు. దీనికి స్పందించిన ఆమె అధికారులను జాప్యంపై ప్రశ్నించి పెండింగ్‌లో ఉన్నవాటిని పరిశీలించవలసినదిగా ఆదేశించారు. దాదాపు 12 వందల ధృవీకరణ పత్రాలు పెండిగ్‌లో ఉన్నాయని, వాటిని కంప్యూటరీకరణ చేసి అందజేస్తామని అన్నారు. 'సదరం' సర్టిఫికేట్లు కూడా అందజేస్తామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు కెజిహెచ్ ఆర్ఎంఓ ఎస్ఎల్‌జి శాస్త్రి చెప్పారు.

ఈ సందర్భంగా చైల్డ్ రైట్స్ ప్రటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం మాట్లాడుతూ జిల్లాలో సదరం సర్టిఫికెట్లు అందక బాధపడుతున్న బాలలు, వారి తల్లిదండ్రుల ఆవేదనను వ్యక్తం చేసి వినిపించారు.

సిఆర్‌పిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి. సత్యకుమార్ మాట్లాడుతూ వికలాంగులకు సరైన సమయంలో సర్టిఫికేట్లు అందజేయాలని అన్ని సంక్షేమ పథకాలు, పింఛన్లు, బస్, రైలు పాస్‌లు జారీచేసేందుకు కృషి చేయాలని కోరారు.

జిల్లా అదికారులను కలసిన వారిలో ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బి. శకుంతల, ఉపాధ్యక్షుడు టి. హరి, ప్రధాన కార్యదర్శి జివి కుమార్, సభ్యులు కె. ఎల్లయ్య, బి.ఎల్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంటాను విమర్శించే హక్కు మీకు లేదు



భీమునిపట్నం: భీమిలి గంటా క్యాంపు కార్యాలయంలో స్థానిక విలేకరులతో సమావేశం నిర్వహించారు. భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ ఈ నాలుగేళ్ళలో భీమిలిని మంత్రి గంటా శ్రీనివాసరావు ఎంతో అభివృద్ధి చేశారని, అలాంటి నాయకునిపై వై.సి.పి. సమన్వయ కర్త అక్రమాన్ని విజయ నిర్మల తప్పుగా మాట్లాడడం తగదని గతంలో మున్సిపాలిటీ ఇన్ ఛార్జ్‌గా పనిచేసి నిధులు దుర్వినియోగం చేసిన మీరా గంటా శ్రీనివాసరావుపై ఆరోపణలు చేస్తున్నదని ఎద్దేవా చేశారు.

అంతే కాదు నిధుల దుర్వినియోగం చేసి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడమే కాకుండా గంటాను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కనకల అప్పలనాయుడు, మారోజు సంజీవ్ కుమార్, గిడుతూరి శ్రీనివాసరావు ,పెంటపల్లి యోగీశ్వర్రావు, భాగం గోపాలరావు, జి.పోలిరాజు ,సూర్యనారాయణ మాస్టర్ ,కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మించాలి

- విశాఖ ఉక్కుకు సొంతగనులు కేటాయించాలి
- అఖిలపక్ష రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం



విశాఖపట్నం: కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మించాలని కోరుతూ రాయలసీమ ప్రజలు పెద్దఎత్తున పోరాడుతున్నారని , ఈ పోరాటానికి సోమవారం పౌర గ్రందాలయంలో సమావేశమైన అఖిల పక్ష రాజకీయ పార్టీలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాయని సిపిఎం కోరింది. దీనికోసం అక్కడి ప్రజలు ఈ నెల 29న నిర్వహిస్తున్న కడప బంద్‌కు సంఘీబావం తెలియజేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రం పట్ల అనుసరిస్తున్న వివక్షతకు వ్యతిరేకంగా అన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలవద్ద నిరసన పాటించాలని సోమవారం స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గుర్తింపు సంఘం ఆద్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపునిస్తున్నది.

ఆంధ్ర ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా రాష్ట్రాన్ని రెండు ముక్కలు చెయ్యడం జరిగింది. ఆ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చింది. వీటిలో భాగంగా విభజన చట్టంలోని 13వ షెడ్యుల్‌లో ఇచ్చిన హామీల్లో భాగంగా కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మించాలి. కాని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరకు కడపలో స్టీల్ పరిశ్రమ పెట్టలేమని కేంద్ర స్టీల్ మంత్రి ప్రకటించడం ఆంధ్ర ప్రజలను మోసం చేయడమే.

వెనుకబడిన రాయలసీమ అభివృద్ది చెందాలంటే ప్రభుత్వం కడపలో తప్పనిసరిగా స్టీల్‌ప్లాంట్ నిర్మించాలి. దీనివలన ప్రత్యక్షంగా వేలాది మంది పరోక్షంగా మరో లక్షమందికి ఉపాది కల్పించబడుతుంది. స్టీల్‌ప్లాంట్‌కు అనుబందంగా అనేక పరిశ్రమలు నిర్మించబడతాయి. అనేక చిన్న,మద్య తరగతి పరిశ్రమలు కూడా వస్తాయి. సేవారంగా కూడా బాగా విస్తరిస్తుంది. ప్రజల ఆదాయాలు పెరగడం ద్వారా కొనుగోలు శక్తి పెరుగుతుంది. తద్వారా కడప జిల్లా అభివృద్ధి జరుగుతుంది.

విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాధంతో ఎంతో మంది మహనుభావుల త్యాగాలతో ఏర్పడింది విశాఖ ఉక్కు. ప్రత్యక్షంగా 30వేల మందికి పరోక్షంగా 70వేల మందికి ఉపాధి కలిపిస్తున్నది విశాఖ స్టీల్. గత సం॥లో 5 మిలియన్ టన్నులఉత్పత్తితో 16,500కోట్లు టర్నోవర్ సాదించింది. అయినప్పటికి సొంత గనులు లేక పోవడం వలన నష్టాలబారిన పడింది. గత 3 దశాబ్దల నుండి ఉత్పత్తి సాదిస్తున్న కర్మాగారానికి గనులు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ప్రవేట్ స్టీల్ పరిశ్రమలైన టాటా, మిట్టల్, పోస్కో వంటి వారికి గనులు కేటాయిస్తున్నది.

విశాఖ స్టీల్‌కు ఏటా 12 మి॥టన్నుల ఐరన్ ఓర్ అవసరం అవుతుంది. ముడి సరుకు అవసరాన్ని ప్రభుత్వం తీరిస్తే కంపెనీ మరింత అభివృద్ధి చెంది,మరిన్ని ఉపాధి అవకాశాలు వస్తాయి. ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు 37 వేల కోట్లు వివిధ పన్నుల రూపంలో చెల్లించిన ఏకైక సంస్థ మన ఉక్కు. అటువంటి పరిశ్రమకు గనులు కేటాయింకపోగా నష్టాలకు యాజమాన్యం భాద్యత అని విశాఖ యంపీ గారు వాఖ్యానిస్తే , కార్మికులలో సరైన వర్క్ కల్చర్ లేకపోవడం వలనే నష్టాలు వస్తున్నాయని గాజువాక యంయల్ఏ గారు వాఖ్యానిస్తున్నారు.

# రైతులకు 5 లక్షలు స్టెరలైట్ యాజమాన్యానికి 5 కోట్లా?

### పాదయాత్రలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సిపిఎం నాయకులు



విశాఖపట్నం: సోమవారం హిందూస్థాన్ జింక్ పరిసర గ్రామాలైన నక్కవానిపాలెం, తిలకవానిపాలెం, ములగాడ గ్రామాల్లో సిపిఎం నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు సిపిఎం నాయకులు ని హెచ్. నరసింగరావు, ఎం.జగ్గునాయుడు, ఎం.రాంబాబు మింధినాయకులు ఈటి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ హిందూస్థాన్ జింక్ యాజమాన్యం రైతులకు తిరిగి భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. 2012లో జింక్ కంపెనీని యాజమాన్యం మూసివేసి 3వేల మంది కార్మికులను రోడ్డుమీదకు నెట్టివేసింది. కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలనీ నేటికీ చెల్లించలేదు. వెంటనే కార్మికులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వంతో కంపెనీ ఎం.ఒ.యు చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తుంది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనాటికి కేంద్ర ప్రభుత్వానికి 27శాతం వాటాలు వున్నా స్టెరలైట్ యాజమాని అనీల్ అగర్వాల్‌కు మద్ధతివ్వడం అన్యాయం. ప్రజల సంపదను కారుచౌకగా స్టెరలైట్ యాజమాన్యానికి కట్టబెట్టడం దుర్మార్గం. ఒక ప్రక్కన తెలుగుదేశం నాయకులు స్టెరలైట్ యాజమాన్యం రైతులకు ఎకరాకు రూ.5 నుంచి 10లక్షలు నష్టపరిహారం ఇస్తారని మింధిలో సభపెట్టి ప్రకటించడం, కరపత్రాలు పంచడాన్ని సిపిఎం నాయకులు విమర్శించారు. స్టెరలైట్ యాజమాన్యం రైతుల దగ్గర ఎకరా రూ.850/-లకు కొని నేడు రూ.5కోట్లుకు అమ్మకోవడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఇవికాక మరో 1200 ఎకరాలు కాకినాడ, కృష్ణపట్నం దగ్గర ఇవ్వాలని స్టెరలైట్ యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి ధరఖాస్తు చేసుకుంది. తమిళనాడులోని తుత్తుకుడిలో స్టెరలైట్ యాజమాన్యం ప్రజలపై కాల్పులు జరిపి 13మందిని పొట్టన పెట్టుకున్నారు. మన రాష్ట్రంలో స్టెరలైట్ కంపెనీకి 1 ఎకరా కూడా ఇవ్వరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.

## అప్పన్న హుండీ ఆదాయం 88 లక్షల 71 వేలు



సింహాచలం: శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం సింహగిరిపై జరిగింది. 16 రోజులకు గాను నగదు 88 లక్షల 71 వేయి 971 రూపాయలు, బంగారం 0.115 .000 గ్రాములు ,వెండి 9.450.000 గ్రాములు సమర్పించగా విదేశీ కరెన్సీ యూ ఎస్ ఏ 252 డాలర్లు ,సెంట్రల్ బ్యాంకు మయన్మార్ 500 క్యాటిస్ ,సింగపూరు 25 డాలర్లు ,బాంక్ మోగ్రా మలేషియా 24 ఆర్ ఎం ,యూఏఈ 15 దీరామ్స్ ,సౌదీ అరేబియా 5 రియద్స్ ,ఎస్ బి డి 10 రుపీస్ భక్తులు సమర్పించారుయ

ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ పర్యవేక్షణలో ఆలయ ఏఈఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ ,ఏ ఈ ఓ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో దేవస్థాన సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవ సభ్యులు ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూ అభ్యంతర వివాదాలపై గ్రామసభ

భీమునిపట్నం: భీమునిపట్నం మండలంలో పలు ప్రాంతాల్లో 22ఎ భూములపై అభ్యంతరాలు స్వీకరించడానికి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని భీమిలి ఉప తహశీల్దార్ ఎస్.ఎ త్రినాథరావు అన్నారు. మండలంలోని యాత కుమ్మరిపాలెం జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22ఎ రిజిస్టర్‌లో ప్రైవేట్ భూముల వివరాలు తప్పుగా ఉన్నట్లు ఫిర్యాదు అందిన పరిశీలించి సరిచేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఏమైనా సందేశాలు ఉంటే తీర్చనున్నట్లు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో వీఆర్వో మంత్రి ప్రగడ వీర్రాజు, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్‌కు 10 ఫిర్యాదులు



విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి రెండు, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, మూడవ జోన్‌కు సంబంధించి రెండు, నాలుగవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఐదవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఆరవజోన్‌కు సంబంధించి మూడు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## ఆర్థిక సహాయం చేసినందుకు ధన్యవాదాలు

భీమునిపట్నం : చిట్టితల్లికి ఆర్థిక సహాయం అందించిన ఆశిని రియల్ ఎస్టేట్స్ అధినేత వర్మరాజు వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ ధన్యవాదాలు తెలిపారు. గతంలో వర్మరాజు నిర్మాతగా పనిచేసిన వీధి బాలలం మాకు స్వాతంత్ర్యం కావాలి సినిమా కీర్తి అనే బాలిక నటించినట్లు తెలిపారు.

కొగా ఆ అమ్మాయి కాళ్ళకు ఫ్యాక్చర్ అవడంతో వర్మరాజు స్టయంగా వెళ్ళి రూ.10వేల రూపాయలు ఆమెకు స్వయంగా అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

అంతేకాదు అలాంటి వారు సంస్థలో ఉన్నందుకు గర్వపడుతున్నట్లు తెలిపారు.


ఎస్.ఎల్.నెం.116/2018/ సీ.స.
కార్యాలయము తేదీ: 24/06/2018

జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటి
అర్బన్ ల్యాండ్ సీలింగ్
విశాఖపట్నం

**పత్రికా ప్రకటన**

**విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ గోశెట్టి విజయకుమార్ తండ్రి : అప్పలస్వామి గారు ఈ క్రింద పట్టికలలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర దృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.**

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము (చ.మీట) |
|---|---|---|
| అల్లిపురం | 63/2B | 12.555 చ.మీటర్లు డోర్ నెం. 45-46-26/1 |

**పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర దృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినముల లోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.**

**G.SRIJANA**
జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము
విశాఖపట్నం


# గీతం అడ్మిషన్ల సమాచారం

సాగర్‌నగర్ : గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) నిర్వహిస్తున్న ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బిజినెస్, ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎమ్‌బిఎ గ్లోబల్ లాగిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ అనలటిక్స్ కోర్సులలో ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. దీనికి ఆన్‌లైన్‌లో ఊఊఊ.స్త్రంఱఎ.శీత్రీ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా ఆంగ్ల భాషా, సాహిత్యాలపై ఎమ్.ఎ. ఇంగ్లీష్ పీజీ కోర్సును నిర్వహిస్తున్నారు.

ఎమ్.ఎ.ఇంగ్లీష్ కోర్సుతో పాటు ప్రొఫెషనల్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ ప్రోగ్రామ్, విదేశీ భాషలలో సైతం సర్టిఫికేట్ కోర్సులను స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా నిర్వహిసున్నారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందడానికి ఆసక్తిగల విద్యార్థులు గీతం విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్‌ను సంప్రదించవచ్చు. అదనపు సమాచారం కోసం అడ్మిషన్ల డైరక్టర్‌ను 9705748318, 7207361878 నంబర్లలలో సంప్రదించవచ్చు.

గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్‌బి మరియు బిఎ, ఎల్ఎల్‌బి కోర్సులలో 2018 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు. అలాగే డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మూడేళ్ల ఎల్ఎల్‌బి కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2018) లో ర్యాంకు ఆధారంగా ఈ ప్రవేశాలు ఉంటాయి.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నెలకొల్పిన ఫిన్‌టెక్ అకాడమి ద్వారా ప్రత్యేక ఎంబిఎ కోర్సును నిర్వహింస్తున్నట్లు అకాడమి కో-ఆర్డినేటర్ లెబన్‌జాన్సన్ తెలిపారు.కేవలం ఇంజనీరింగ్ నేపద్యం ఉన్న వారికి మాత్రమే ప్రవేశం కల్పించే ఫిన్‌టెక్ ఎంబిఎ కోర్సులో సీట్ల సంఖ్య పరిమితంగా ఉన్నందున ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదింకన వ్యక్తిగత ఇంటర్యూ ఆధారంగా ప్రవేశం కల్పస్తామన్నారు.థామ్సన్ రాయిటర్స్ వంటి ప్రముఖ సంస్థల మేధో సహకారంతో దేశంలో ప్రధమంగా నిర్వహిస్తున్న ఈ కోర్సులో ప్రవేశం పొందగోరే వారు అకాడమి కోఆర్డినేటర్‌ను 9949388844 లో సంప్రదించాల్సిందిగా సూచించారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ మరియు ఎమ్మెస్సీ నర్సింగ్ కోర్సులలో 2018 సంవత్సరానికి గాను ప్రవేశాలకు ఈ ఏడాది దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కనకలక్ష్మి తెలిపారు. ఎమ్మెస్సీ నర్సింగ్ ప్రాక్టీషనర్ ఇన్‌క్రిటికల్‌కేర్ కోర్సులో ప్రవేశం పొందగోరేవారు బిఎస్సీ నర్సింగ్ 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, ఏడాది వృత్తి అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుదన్నారు.

## యుగంధర్‌కు గీతం పిహెచ్‌డి అవార్డు



సాగర్‌నగర్ : కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో జరిపిన పరిశోధనలకు గాను గారపాటి యుగంధర్‌కు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది. డిజైన్ అండ్ సిమ్యులేషన్ ఆఫ్ మెమ్స్ బేస్డ్ సెన్సార్స్ ఫర్ వైర్‌లెస్ అప్లికేషన్స్ అనే అంశం పై గీతం ఐటి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ జి.వెంకటేశ్వర రావు మార్గదర్శకంలో యుగంధర్ పరిశోధన జరిపారు.

రక్షణ,వైద్య, కమ్యూనికేషన్ రంగాలకు తన పరిశోధనలు అత్యంత ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.

## చర్చిల మరమ్మత్తులకు నిధులు మంజూరు



నర్సీపట్నం : చర్చిల అభివృద్ధికి రూ.85లక్షల నిధులు మంజూరు అయినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. సోమవారం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. నర్సీపట్నం బైపాస్ రోడ్డు త్వరలో మొదలుపెడతామన్నారు. ఇప్పుడు వచ్చే కాంట్రాక్టర్ ఐదు సంవత్సరాల వరకు ఎక్కడ రిపేరు అయినా చూసుకోవాల్సి ఉంటుందన్నారు. కేడిపేట 10కిలో మీటర్ల రోడ్డు కోసం రూ.14 కోట్ల పాత టెండర్లు కొన్ని కారణాల వల్ల రద్దు అయ్యాయని, కొత్త టెండర్లు పిలిచి మొదలుపెడతామన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం.: eT-SrDME-WAT-65-2018

పని పేరు: విశాఖపట్నం ఆధారిత ప్రైమరీ నిర్వహణ రైలు నెం. 22415/22416 AP ఎసి ఎక్స్‌ప్రెస్ నందు ఆన్ బోర్డు హౌస్ కీపింగ్ సర్వీసులు, బెడ్ రోల్ సర్వీసులు మరియు ఇతర నాన్-కమర్షియల్ సర్వీసులు కొరకు 04 సంవత్సరాలకు అవుట్ సోర్సింగ్.

పని విలువ సుమారు: ₹7,26,32,664/-, బయానా: ₹5,13,170/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹11,800/-, పని పూర్తి చేయు కాలం: 48 (నలభై ఎనిమిది) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 31.07.2018న 1500 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి పది రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సీనియర్ కోచింగ్ డిపో ఆఫీసర్, విశాఖపట్నం

PR-175/J/18-19

# విజయభాను

## సంపాదకీయం

### యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదికలో రాబోయే కాలంలో దేశం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోబోతున్నదని ఆందోళన వ్యక్తంచేసింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, స్వతంత్ర వ్యక్తులతో దేశ వ్యాప్తంగా నీటి లభ్యత, కరువు పరిస్థితితో పాటు, నీటిని నిల్వ చేసుకోవటంలో అనుసరిస్తున్న పద్ధతులు, అందులో మెరుగైనస్థితిలో ఉన్న రాష్ట్రాలు ఏవనే వాటిపై కూడా నీతి ఆయోగ్ విస్తృతమైన అధ్యయనం చేయించింది. ఆ అధ్యయన నివేదికలో భీతి గొలిపే విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశవ్యాప్తంగా సుమారుగా అరువై కోట్ల మంది చాలినంత నీరు అందుబాటులో లేక అనేకవిధాలుగా అవస్థలు పడుతున్నారని తేలింది. నీటి కాలుష్యం, చాలినంత నీరు అందుబాటులో లేకపోవటం, నీటి సంబంధిత వ్యాధులతో ఏటా సుమారుగా రెండు లక్షల మంది మరణించడం దిగ్భ్రాంతికరం. కరువు కోరల్లో చిక్కింది గ్రామీణ ప్రాంతాలు మాత్రమే కాదు, నగరాలు కూడా తీవ్రనీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. దేశంలోని 21 ప్రధాన నగరాలు కూడా వచ్చే రెండేళ్లలో తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోబోతున్నాయని నీతి ఆయోగ్ తెలిపింది. ఇందులో హైదరాబాద్ కూడా ఉండటం ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు అనుసరించిన విధానలోపమే కారణమని వేరేగా చెప్పక్కరలేదు. అయితే ఇప్పటిదాకా దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన కరువు కాటకాలకు కారణం మనిషి స్వయంకృతాపరాధమే. అభివృద్ధి పేరిట పర్యావరణాన్ని బలిపెట్టే చర్యలకు పూను కోవటం, అడవుల నరికివేత మూలంగా రుతుపవనాలు గతి తప్పాయి. అతివృష్టి, అనావృష్టి కరువు కాటకాలకు అర్థమే మారిపోయింది. వర్షాలు లేక కరువు ఒకసారి అయితే, వరదలతో కరువు మరోసారి మనుషులను వెంటాడుతున్నది. నగరాల పరిస్థితి మరింత దయనీయం, ప్రమాదకరంగా మారింది. ఆధునికాభివృద్ధిలో ఆకాశాన్నంటే మేడలు పెరుగుతుంటే, మరోవైపు భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. పెద్ద భవనాలు, విశాలమైన రోడ్లతో మహానగరాలన్నీ కాంక్రీట్ వనాలై విస్తరిస్తూ ఉంటే, వాన చినుకు కురియగానే వరద తాకిడితో వణికిపోతున్నాయి. ప్రధానంగా నగరాల విషయానికి వస్తే ఆ ప్రాంతంలో ఉన్న జలాశయాలన్నీ ఆక్రమణలకు గురికావటం, ఇబ్బడిముబ్బడిగా భూగర్భ జలాలను బోరు పంపులతో నీటిని తోడేస్తున్నా పట్టించుకోని స్థితి నీటి కటకటకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. కురిసిన నీటిచుక్క భూమిలోకి ఇంకే పరిస్థితే ఉండదు. అం తటా తారు రోడ్లు, కాంక్రీటు భవనాలతో నిండిపో వటంతో వర్షపు నీరంతా వరద ప్రవాహమై రోడ్లపై ప్రవహించి కాలనీలను ముంచెత్తే పరిస్థితి దాపురిస్తున్నది. నీటి కరువును తీవ్రంగా ఎదుర్కొంటున్న వాటిలో దేశ రాజధాని ఢిల్లీ, బెంగళూరు, ముంబై సహా ప్రధాన నగరాలన్నీ ఉన్నాయి. ఏటా వాన కాలం వచ్చిందంటే ముంబై నగరాన్ని వరదలు ముంచెత్తటం చూస్తూనే ఉన్నాం. బెంగళూరు, ఢిల్లీ లాంటి నగరాలు నీటికొరతతో తల్లడిల్లుతున్న స్థితి ఎప్పుడూ ఉంటున్నది. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లోనే చైనాలో స్పాంజి సిటీ విధానంతో నగరాల నీటి ఎద్దడికి, కాలుష్యానికి చెక్ పెట్టే చర్యలను ప్రారంభించి అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. 2014లో స్పాంజ్‌సిటీ ప్రయోగాత్మక ప్రాజెక్టుగా లియాన్ యున్‌గంగ్ నగరంలో ప్రారంభించి నేడు చైనా అంతటా విస్తరించే ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే పదేండ్లలో చైనాలోని 80 శాతం నగరాలను స్పాంజ్ సిటీలుగా మార్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. ఇవ్వాళ దేశంలో ప్రధాన నగరాలు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు విరుగుడు స్పాంజ్‌సిటీ విధానమే పరిష్కారమని చెప్పక తప్పదు. నీతి ఆయోగ్ నివేదిక గ్రామీణ, పట్టణ ప్రాంత నీటి సమస్య గురించి చెప్పటమే కాకుండా, నీటి కరువు కారణంగా తలెత్తే తీవ్ర సామాజిక సమస్యల గురించి కూడా తెలియజేసింది. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే దేశంలో తీవ్రమైన ఆహార కొరత ఏర్పడుతుందని, ఆహార భద్రత ప్రమాదంలో పడుతుందని హెచ్చరించింది. 2030 కల్లా నీటి వినియోగం రెండింతలు పెరిగి తీవ్రమైన నీటి కరువు ఏర్పడుతుందని అంటూ, మొత్తంగా జాతీయోత్పత్తిలో కూడా ఆరు శాతం తగ్గిపోతుందని నీతి ఆయోగ్ నొక్కి చెప్పింది. సరిగ్గా ఈ నేపథ్యంలోనే నీటి ఎద్దడిని ఎదుర్కోవటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు, పథకాలు గమనార్హమైనవి. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లాంటి పథకాలతో గ్రామీణ ప్రాంత నీటి సమస్యను పరిష్కరించటమే కాదు, సాగునీటి ప్రాజెక్టులతో ఆహార పంటల ఉత్పత్తికి పెద్దపీట వేస్తున్నది. దీనికోసం వేల కోట్ల రూపాయలు వెచ్చించి సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తూ, వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయటానికి అనేకవిధాలుగా కృషిచేస్తున్నది.

# గ్రామాభ్యుదయానికి పాటు పడదాము

పల్ల తాతారావు



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సబ్బవరం: గ్రామాభ్యుదయానికి పాటుపడదామని టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్ల తాతా రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మేజర్ పంచాయితీలో భాగమైన గోపాల్ నగర్ శివారు నుండి ఒక గొల్ల పాలెం వెళ్ళే రోడ్డుకి ఇరువైపుల పిచ్చి మొక్కలను బిఎస్ఎన్ఎల్ విద్యార్థుల ఆధ్వర్యంలో తొలగించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్ల తాతారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభ్యుదయానికి పాటుపడ తామన్నారు. టీడీపీ ప్రభుత్వం గ్రామంలో అనేక చోట్ల సీసీరోడ్లు వేయించదని, అలాగే తాగునీటి సమస్య వున్న గోపాల్‌నగర్‌లో ఆ సమస్యను తీర్చిందని, గోపాల్‌నగర్ నుండి చినగొల్లల పాలెం వెళ్ళే రోడ్డుకు గ్రావెల్‌రోడ్డు వేయించేందుకు 2లక్షలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరాడ శ్రీను, ఎస్.రామకృష్ణ, ఉమా మహేశ్వరరావు, గురుకుల పాఠశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి స్ఫూర్తితో ప్రత్యేక హోదా పోరాటం



పాదయాత్రలు నిర్వహిస్తున్న దృశ్యం

గొలుగొండ : ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యూత్ మార్చ్(మహా పాదయాత్రను) సోమవారం గొలుగొండ మండలం కేడిపేటలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజయ్‌శర్మ జెండా ఊపి ప్రారంభించారు. దీనికి ముందు అల్లూరి స్మారక మందిరం వద్ద అల్లూరి సమాధులకు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి స్ఫూర్తితో ప్రత్యేక హోదాకై మరో స్వాతంత్ర పోరాటంగా ఈ ఉద్యమాన్ని తీసుకెళ్లాలని సంకల్పించామన్నారు. దీనితో పాటు విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి వంటి అంశాలపై ప్రభుత్వంలో చలనం తీసుకొచ్చేందుకు ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి గత నాలుగేళ్లుగా ఊరిస్తున్నారని కానీ నేటికి ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు అనేక కుట్రలు చేస్తున్నాన్నారు. ప్రత్యేక హోదా కోసం అల్లూరి స్ఫూర్తితో యువత, విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడం కోసం ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామన్న, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ, అల్లూరి సీతారామ రాజు సంఘం రాష్ట్ర నాయకులు బాలసుబ్రహ్మణ్యం, సిపిఐ కార్యవర్గ సభ్యులు రాము నాయుడు, మాజీ ఎంపిపి రమణ, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.సూరిబాబు, ఐద్వా నాయకులు సూర్యప్రభ, గౌరి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఈరెల్లి చిరంజీవి, వ్యవసాయ కార్మిక సంఘం సాపిరెడ్డి నారాయణ మూర్తి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వివి.శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వి.నాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.నర్సింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌వి.నాయుడు, ఎస్ఎఫ్ఐ విశాఖ నగర అధ్యక్షులు ఎల్‌జి.నాయుడు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.సోము నాయుడు, డివైఎఫ్ఐ విశాఖ నగర అధ్యక్షులు పృధ్వీరాజ్, డివైఎఫ్ విశాఖ నగర కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వాడకం - మానవాళికి కలిగే ముప్పు


విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి

సబ్బవరం : మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా వుండాలని సబ్బవరం ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని కెఎంఎల్ డిగ్రీ కాలేజీలో సోమవారం వివేకానంద స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు శ్రీనువాసవర్మ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వాడకాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ ఖైనీ, పాన్‌పరాగ్, బీడీ, గంజాయి తదితర మాదక ద్రవ్యాల వాడుక వలన జరిగే ప్రమాదాలు గురించి వివరించారు. మాదక ద్రవ్యాలు వాడడం వలన చాలామందికి కాన్సర్ వ్యాధి సోకి చనిపోయారు. దీనివలన చాలా కుటుంబాలు వీధిన పడ్డాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెఎంఎల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వర్మ, అదనపు ఎస్ఐ నరసింహమూర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహం ఇష్టంలేక యువతి అదృశ్యం

విజయవాడ : వివాహం ఇష్టం లేక యువతి అదృశ్యమైన సంఘటన విజయవాడలోని సింగ్‌నగర్‌లో చోటు చేసుకుంది. రాజస్థాన్‌కు చెందిన వ్యాపారి కసర్ సింగ్ సింగ్‌నగర్‌లో నివాసముంటున్నారు. తన కుమార్తె కిరణ్ కౌర్(24) గత ఐదు రోజులుగా కనిపించడంలేదని ఈరోజు సింగ్ నగర్ పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు.

## సమకవి సమయం

### 'నీ ప్రేమకై'

నీ ప్రేమకై, పరితపించి పోయానే
నీ అందాన్ని చూసి చూసి
పారిజాత పుష్పమును నేనెరుగలేదు
ఐనా కాని గాని
అలా, ... అలానే ఉంటావే
బాపు గీసిన బొమ్మను నేను చూడలేదు
ఐనా కాని గాని
అలా... అలానే ఉంటావే
రంభా, ఊర్వశీ, మేనక, త్రిలోత్తమ
గాంధర్వ కన్యలను నేను చూడలేదు
ఐనా కాని గాని కాని
అలా... అలానే ఉంటావే.. ॥నీ ప్రేమకై॥
జీవనదులు ఎలా... ఎలా ఉంటాయో!
నేనురుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
అడవిలోని అందాలు నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
హిమాలయ శ్రేణులు ఎలా... ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
ఎడారి అందాలు ఎలా... ఎలా ఉంటాయో!
నేనురుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే... ॥నీ ప్రేమకై॥
సంద్రపు అలలు ఎలా... ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
అమరావతి, ఎల్లోరా, అజంతా శిల్పాలు
ఎలా...ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
పాపి కొండలు అందాలు ఎలా.. ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
ఇన్నిన్ని అందాలు ఏం చేసుకుంటావ్
అన్నన్ని అందాలు చూసి ప్రేమించక ఎలా... ఎలా
ఉండగలనే... ॥నీ ప్రేమకై॥

... కవితా రచన
యల్.సిద్ధు
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ట ; తిథి : త్రయోదశి ఉ.6.30; అనూరాధ ఉ. 7.53; మ.వ.1.54ల 3.37.

మంగళవారం 26-06-2018

a **మేషం** : వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. b **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవు తుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. c **మిథునం** : ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. స్నేహ పరి చయాలు విస్తరి స్తాయి. d **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఖర్చు లకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. e **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. g **తుల** : కందులు, ఎండు మిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కానవస్తుంది. రాజకీయాల్లో వారికి తెలివితేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. h **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య, రసాయన వ్యాపార స్తులకు లాభ దాయకం. i **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరి చయం ఎంతో ఇబ్బంది కలిగి స్తుంది.ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బం దులు తప్పవు. విద్యార్థులకు అతి ఉత్సాహం వల్ల సమస్యలు తలెత్తుతాయి. j **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగి స్తుంది. ఖర్చులు అధిక మవు తాయి. k **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. ప్రముఖులను కలుసుకొని బహుతమతులు అంద జేస్తారు. రావలసిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోస పోయే ఆస్కారం కలదు. L **మీనం** : ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికారులతో అవగాహన కుదరదు.కొంత మంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకకు గురవుతారు.

# ఉప ఎన్నికలు వచ్చే అవకాశం

శ్రీకాకుళం : ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు రాజీనామా చేసిన స్థానాల్లో ఉప ఎన్నికలు వచ్చే అవకాశముందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ సభ్యుల సమావేశాలకు పార్టీ నేత ధర్మాన ప్రసాదరావుతో కలసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ విధానాలు, నిర్లక్ష్యం కారణాంగానే ఉత్తరాంధ్ర వెనుకబడిందని విమర్శించారు.

నాలుగేళ్లయినా వంశధార ఫేజ్ 2 పనులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టీడీపీ నేతలు అవినీతికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు పూర్తి కావడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు లోకేశ్ అవినీతి ధనార్జనతో 3 లక్షల కోట్లు దోచుకుని, విదేశాల్లో దాచుకున్నా.. సంతృప్తి చెందడం లేదని.. అందుకే రాష్ట్రాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ముందస్తు ఎన్నికలు ఎప్పుడొచ్చిన వైఎస్సార్ సీపీ సిద్ధంగా ఉందని తెలిపారు.

ధర్మాన మాట్లాడుతూ.. టీడీపీ పాలనలో సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత లేదని విమర్శించారు. శ్రీకాకుళంలో హుద్‌హుద్ తుఫాన్‌లో ఇళ్లు కోల్పోయిన వారికి.. ఇళ్లు కేటాయించలేని అసమర్థత టీడీపీ ఎమ్మెల్యేల సొంతమన్నారు. ఇళ్ల కేటాయింపులో భారీ అక్రమాలు జరగడంతో.. అవి బయటపడకూడదనే పేదలకు ఇళ్లు ఇవ్వడం లేదని ఆరోపించారు.


ఎన్నికలు ఎప్పుడొచ్చినా మేం సిద్ధమే

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వాటిని ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి స్పష్టంచేశారు. శ్రీకాకుళం జిల్లాలో పోలింగ్ బూత్ స్థాయి సమీక్ష సమావేశంలో ఆ పార్టీ నేతలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాంతో కలిసి ఆయన పాల్గొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన విధానాలతో రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని ప్రజలు నిరుత్సాహానికి గురై ఉన్నారని, గత ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన సుమారు 600 పైచీలుకు హామీల్లో ఒక్కదాన్నీ నెరవేర్చని ఆయనకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలనే దృఢ సంకల్పంతో ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురుచూస్తున్నారన్నారు. తమ పార్టీని బలోపేతం చేస్తున్నట్టు చెప్పారు.

# కోర్టులు, కేసులు లేవు..అక్రమంగా వస్తే వెనక్కే!

## అక్రమ వలసదారులపై ట్రంప్ ధ్వజం

వాషింగ్టన్: అక్రమవలదారుల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి మండిపడ్డారు. అక్రమంగా అమెరికాలోకి ప్రవేశిస్తే.. కోర్టులు, కేసులు ఏమీ వొద్దని, తక్షణమే వెనక్కి పంపించేయాలని ట్రంప్ అన్నారు. వారిపై న్యాయ విచారణ జరపాల్సిన అవసరం కూడా లేదని, చట్టప్రకారం ఉన్న న్యాయ విచారణ ప్రక్రియను తొలగించేయాలని ట్రంప్ పేర్కొన్నారు. సరిహద్దుల వద్ద అక్రమంగా ప్రవేశించిన వారి నుంచి పిల్లలను వేరు చేసే విధానంపై సర్వత్రా విమర్శలు రావడంతో ట్రంప్ ఇటీవల వెనక్కి తగ్గి ఆ విధానానికి స్వస్తి పలికిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటికే దాదాపు 500 మంది చిన్నారులు వారి బంధువుల దగ్గరికి చేరారు.

మెక్సికో, మధ్య అమెరికాతో ఉన్న సరిహద్దు వద్ద ప్రతినెలా వందల, వేల మంది అక్రమ వలసదారులు అమెరికాలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారని ట్రంప్ వారిపై చర్యలు తీసుకుంటున్నారు. మన దేశంలోకి ఈ ఆక్రమణదారులను మేం అనుమతించలేము. ఎవరైనా అక్రమంగా వస్తే.. జడ్జిలు, కోర్టులు, కేసులు ఏమీ లేకుండా తక్షణమే వారిని ఎక్కడి నుంచి వచ్చారో అక్కడికి పంపేయాలి. మన వ్యవస్థ మంచి ఇమ్మిగ్రేషన్ పాలసీని, శాంతిభద్రతలను అపహాస్యం చేస్తోంది. చాలా మంది పిల్లలు తల్లిదండ్రులు లేకుండా వస్తున్నారు. మన వలస పాలసీని చూసి ప్రపంచం నవ్వుతోంది. విచారణకు ఏళ్ల సమయం పడుతోంది.



ప్రతిభ ఆధారంగా మాత్రమే వలసలు ఉండాలి. అమెరికాను తిరిగి గొప్పగా మార్చే ప్రజలు కావాలి అని ట్రంప్ ట్వీట్ చేశారు. అక్కడ చట్టప్రకారం ఉన్న న్యాయవిచారణ కూడా అవసరం లేదని ట్రంప్ అంటున్నారు. ఓ వైపు అమెరికా శాసనకర్తలు వలసవిధానం పాలసీపై ఏకాభిప్రాయం కోసం కృషి చేస్తున్న సమయంలో ట్రంప్ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## పుదుచ్చేరికి కేంద్ర నిధుల విడుదలలో చిన్నచూపు

యానాం: కేంద్ర ప్రభుత్వం కేంద్రపాలిత ప్రాంతమైన పుదచ్చేరికి నిధుల విడుదలలో, అలాగే అన్ని విషయాలలోను నిర్లక్ష్యధోరణితో చిన్నచూపు చూస్తుందని పుదుచ్చేరి ముఖ్య మంత్రి వి. నారాయణసామి ఆరోపించారు. కేంద్ర దృష్టికి అనేక సార్లు సమస్యలను తీసుకువెళ్ళినా వాటిని పట్టించుకోవడం లేద న్నారు. పుదుచ్చేరి పట్ల ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్ర నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందన్నారు. పుదుచ్చేరి సమస్యల గురించి ప్రధానమంత్రి నరేంద్రమోడికి వివరించేందుకు అపాయింట్‌మెంట్ కోసం అనేకసార్లు వినతిపత్రాలు పంపినా ప్రధాని పిఎంఒ కార్యాలయం పట్టించుకోవడంలేదని, జిఎస్‌టీ అమలులోకి వచ్చేక పుదుచ్చేరి నుండి వసూలు అవుతున్న పన్నులలో 50 శాతం కేంద్ర తీసుకుంటూ ఇచ్చే విషయంలోమాత్రం అన్యా యం చేస్తుందన్నారు. పుదుచ్చేరికి 90 శాతం గ్రాంటు కేంద్రమే ఇవ్వవలసి ఉండగా కనీసం రాష్ట్రాలకు ఇచ్చే స్థాయిలో 42 శాతం గ్రాంటు కూడా ఇవ్వడంలేదన్నారు. కేవలం 25 శాతం మాత్రమే ఇస్తుందన్నారు.

## జర్నలిస్టుల డ్రైవింగ్ లైసెన్స్ మేళా ప్రారంభం

### పాత్రికేయుల సంక్షేమంలో వీజెఎఫ్ కీలకపాత్ర

### – ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్



విశాఖపట్నం : జర్నలిస్టుల సంక్షేమంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కీలకపాత్ర పోషిస్తుందని ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్ కొనియాడారు. ఈ మేరకు డాబాగార్డెన్స్ వీజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఉదయం జర్నలిస్టుల డ్రైవింగ్ మేళాకు ఏసీపీ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ మేళా ద్వారా ప్రతీ ఒక్కరికి ప్రమాదాల నివారణ పట్ల స్పష్టమైన అవగాహన కలుగుతుందని, పాత్రికేయులు కూడా ప్రభుత్వ నిబంధనలు అనుసరించాలన్నారు. నిరంతరం విధులు నిర్వహించే జర్నలిస్టుల కోసం పోలీస్ విభాగం తరుపున కూడా ప్రెస్‌పాసులు జారీ చేయాలన్న ఆలోచన ఉందన్నారు. దీనివల్ల నిజమైన పాత్రికేయులకు న్యాయం జరుగు తుందన్నారు. రవాణాశాఖ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు గణేష్‌రెడ్డి, మూర్తిలు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ లైసెన్స్ కలిగిఉండడం మంచి దన్నారు. గౌరవ అతిధులుగా డాక్టర్ జహీర్ అహ్మద్, మిలీనియం సాఫ్ట్‌వేర్ అధినేత జి. శ్రీధర్‌రెడ్డిలు హాజరై మాట్లాడుతూ వీజెఎఫ్ సభ్యుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన వీజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో వీజెఎఫ్ కార్యదర్శి ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్, జాయింట్ సెక్రటరీ దాడి రవి కుమార్, కోశాధికారి పి.ఎన్. మూర్తి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. బుధవారం వరకు ఈ మేళా కొనసాగుతుందని జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని గంట్ల శ్రీనుబాబు తెలిపారు.

## సిటీబస్సు ఛార్జీల పెంపు

యానాం: పుదుచ్చేరి రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ పరిధిలోని బస్సులు మినిబస్సు ఛార్జీలను 40 శాతం నుండి 50 శాతం వరకు పెంపుదల చేస్తూ పిఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. డీజల్ ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఛార్జీలు పెంచారు. లోగడ రూ. 5 నుండి 10 వరకు ఉన్న సిటీ బస్సు ఛార్జీలను ప్రస్తుతం 7 నుండి 14 వరకు పెంచారు. యానాం బస్సుస్టాండ్ నుండి పరంపేట వరకు 7 రూపాయాలు, దుమ్మేటిపేటకు రూ. 9. దరియాలతిప్పకు రూ. 10 నూకాలమ్మ గుడికి రూ. 12 జిఎస్‌పిసి రూ. 13, గిరయంపేట, సావిత్రినగర్‌కు రూ. 14 లు పెంచారు. ధరలుపెంచుతున్న దానికి అనుగుణంగానే బస్సులను సమర్ధంగా నిర్వహించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యం లో తీర ప్రాంతాల విద్యార్థులు యానాం రావడానికి బస్సులే ఆధారం ఇప్పటికైనా అధికారులు బస్సుల రాకపోకలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తీర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## లేబర్ ఆఫీసులో సిబ్బంది కొరత

పెద్దాపురం: కార్మికుల సంక్షేమం ప్రభుత్వ పథకాలు అమలు వంటి కార్యక్రమాలను కార్మికులకు సకాలంలో అందేవిధంగా చర్యలు తీసుకున్నట్లు పెద్దాపురం కార్మిక శాఖ సహాయ అధికారి ఎస్ఎస్ ఎన్. రఘుపతి అన్నారు. షాపులలో పనిచేసే కార్మికులకు గల నిబంధన లపై వివరణ కొరగ, షాపుయజమాని షాపు కట్టకపోయిన, అందులో పనిచేసే కార్మికులకు మాత్రం సెలవు ఇవ్వాలని దాని వలన కొన్ని షాపులు తెరచిఉంచుతూ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. అయితే పెద్దాపురంలో మాత్రం అంతా ప్రతి సోమవారం కార్మికులకు సెలవు ఇచ్చి షాపులు మూయడం జరుగుచున్నదని అన్నారు. అయితే మెయిన్ రోడ్డులో కొన్ని షాపులు తెరచి వ్యాపారం చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని అట్టివారిపై చర్యలు తీసుకోబడునని రఘుపతి తెలిపారు. తన పరిధిలో పెద్దాపురం, సామర్లకోట, గండేపల్లి, రంగంపేట, జగ్గంపేట మండలాలు ఉన్నాయని ఈ పరిధిలో బాలకార్మికులను దుకాణాలలో, కార్యాలయాలలో, ఫ్యాక్టరీలలో వినియోగించుకోవడంపై కేసులు నమోదు చేయడం జరుగునని, మండలాల్లో పర్యటించి కేసులు బుక్‌చేయడం జరుగునని తెలిపారు. అయితే సిబ్బంది కొరత కారణంగా చంద్రన బీమాపథకంకు సంబంధించి లబ్ధిదారులైన వారికి లేబర్ డిపార్టుమెంట్ ద్వారానే ధన సహాయం చేయడం జరుగుచున్నదని సహాయ అధికారి రఘుపతి తెలిపారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ



దేవరాపల్లి : ఖరిఫ్ సీజన్ సమీపిస్తుండడంతో మండల రైతులకు విత్తనాలు అందుబాటులోకి వచ్చాయి. స్థానిక కోపరేటివ్ సొసైటీ వద్ద సోమవారం ఎంపీపీ కిలపర్తి భాస్కరావు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ రైతులందరికీ విత్తనాలు అందుతాయని, అందోళన చెందనవసరం లేదన్నారు. మండలానికి 1001 రకం, సోనామసూరి, సాంబమసూరి, నెల్లూరు సన్నాలు, శ్రీకాకుళం సన్నలు, స్వర్ణ విత్తనాలు అందు బాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయధికారి డి .అప్పారావు, విస్తరణాదికారి సత్యానారయణ ,కోపరేటివ్ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## సత్యదేవున్ని దర్శించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా.లక్ష్మీనారాయణ.



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని సోమవారం ఉదయం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా.లక్ష్మీనారాయణ శ్రీ స్వామివార్ని దర్శించి, ప్రత్యేక పూజలు చేసారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఈవో ఎమ్.జితేంద్ర, పిఆర్వో తులా.రాముడు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరము వేదపండితులు వేదాశీస్సులు అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదాన్ని, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీజేపీ నేషనల్ హార్టికల్చరల్ బోర్డు డైరెక్టర్ చోడ్రాజు.సత్య కృష్ణంరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి కామర్స్ చిరంజీవి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, దేవస్థానం టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ, ఈవో సీసీ గణపతి తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటిని నాశనం చేయవద్దు ప్రజల ఆవేదన

కొత్తపల్లి: కొత్తపల్లి మండలం తాగునీటి అందజేసే వాకతిప్ప గ్రామంలో ఉన్న సురప్ చెరువులో రక్షిత మంచినీటి ప్రాజెక్టు లో చేపల పెంపకం జరుగుతుందని ఇలా ప్రజలు తాగునీటిలో చేపల పెంపకం చేసి అటువంటి నీటిని అందజేసి అనారోగ్యాలకు గురి అవుతారని ఇలాంటి చట్ట వ్యతిరేక పనులు చేసి ఇలా పెంచే చేపలను సోమవారం అనధికారికంగా రాత్రి సమయంలో చేపలు పట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారంతో కొందరు గ్రామస్థులు దీనిపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కే రత్నకుమారి కొత్తపల్లి ఎస్సై బీ కృష్ణమాచార్యులు కు వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో తిప్పల ఎల్లారావ్ తదితరులు పాల్గొన్నారు.

### సత్యదేవున్ని దర్శించిన హైకోర్టు జడ్జి ఎస్.నారామన్ శుక్ల, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని అలహాబాదు హైకోర్టు జడ్జి ఎస్.నారాయన్ శుక్ల, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి.వెంకటేశ్వరరావు (కొండబాబు) సతీ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ మర్యాదలతో ఈవో ఎమ్.జితేంద్ర, ఆలయ అధికారులు ఘన స్వాగతము పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీస్సులు అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ, ఈవో సీసీ గణపతి తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ శిక్షణ శిబిరములో పాల్గొన్న రాజాల.చిట్టిబాబు



అన్నవరం: తూ.గో.జిల్లా కాకినాడలో సోమవారం జరిగిన టీడీపీ నాయకత్వ శిక్షణ శిబిరము కాకినాడ టీడీపీ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు,న్యాయవాది రాజాల.చిట్టిబాబు మాట్లాడుతూ ఈ నెల 29న కాకినాడలో నిర్వహించే ధర్మపోరాట దీక్ష సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేటకు వెళ్లిన మత్స్యకార యువకుడు మృతి



కొత్తపల్లి: కొత్తపల్లి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన సూరడా శీను (40) మృతిచెందాడు వివరాల్లోకి వెళ్ళగా సోమవారం ఉదయం వేటకు వెళ్లిన శ్రీను తిరిగి వస్తుండగా సుమారు 2 గంటల సమయంలో ప్రమాదవశాత్తు బోటు కింద పడడంతో ఇంజన్ బోటు చక్రము కిందకు పోవడంతో ఆ చక్రానికి శరీరం తెగిపోవడంతో ఆ చక్రానికి చుట్టు పడిపోయాడు ఇది గమనించిన మత్స్యకారులు కాపాడే ప్రయత్నం చేసినా అప్పటికే పొట్ట తెగిపోయి పేగులు బయటకు రావడంతో గుండెలకు బలంగా తగలడం వలన అక్కడికక్కడే మృతి చెందాడు శ్రీను భార్య ఎల్లమ్మ (26) ఇద్దరు పిల్లలు ఉన్నారు కొత్తపల్లి ఎస్సై బి కృష్ణమాచారి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మానసిక దివ్యాంగులకు చట్టబద్ధమైన సంరక్షకులు

### - జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం : నేషనల్ ట్రస్టు నియమ నిబంధనలకు అనుగుణంగా పద్దెనిమిది సంవత్సరాల వయస్సు నిండిన మానసిక దివ్యాంగులకు చట్టబద్ధమైన సంరక్షకులను ఆమోదిస్తూ ధృవీకరణ పత్రాలను మంజూరు చేయాలని స్థానిక స్థాయి కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన స్థానిక స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు చట్టబద్ధమైన సంరక్షకులను ఆమోదిస్తూ ధృవీకరణ పత్రాలను మంజూరుచేసే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వికలాంగుల సంక్షేమల శాఖ సహాయ సంచాలకులు మరియు మెంబరు కన్వీనరు పి. వెంకటేశ్వరరావుకు సూచించారు. మైనర్లయైన మానసిక దివ్యాంగులకు వారి తల్లిదండ్రులే నేచరుల్ గార్డియన్లుగా వ్యవహరిస్తారన్నారు. అయితే మేజర్ అయిన తరువాత ఈ ధృవీకరణ పత్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అటువంటి పత్రాన్ని మంజూరు చేయడంలో ఏ మాత్రం లోపం జరిగినా, ఈ పథకం లక్ష్యం నీరుగారిపోవడమే కాకుండా , మానసిక దివ్యాంగులకు అన్యాయం జరిగే పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. ఇప్పటి వరకు అందిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి నేషనల్ ట్రస్టు నియమనిబంధనలకు అనుగుణంగా సంరక్షకుల నియామకానికి ప్రతిపాదించాలన్నారు. త్వరలో మరోసారి కమిటీ సమావేశాన్ని నిర్వహించి నియమ, నిబంధనల మేరకు ధృవీకరణ పత్రాలు మంజూరుచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ - 2 ఎ.శిరి, కమిటీ సభ్యులు ప్రభుత్వ మెంటల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సురేష్‌కుమార్, ఎన్.జి.ఒ. ప్రతినిధి దిలీప్ పాత్రో, గవర్నమెంట్ ప్లీడర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### ఎ.పి. రాష్ట్ర బి.సి. సంఘం న్యాయ విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా

## న్యాయవాది కదిరి రాము నియామకం



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి. సంఘం న్యాయ విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా విశాఖపట్నానికి చెందిన సీనియర్ న్యాయవాది కదిరి రాము నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డేరంగుల ఉదయ్‌కిరణ్ నియామక పత్రాన్ని అందచేశారు. చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తిలో 24న బిసి హక్కుల సాధన బహిరంగ సభ జరిగిన సందర్భంగా ఈ నియామకపత్రిన్ని అందచేశారు. ఈ సందర్భంగా న్యాయవాది కదిరిరాము మాట్లాడుతూ బిసిల హక్కుల సాధన, సంక్షేమం తోపాటు న్యాయపరమైన తోడ్పాటు, చేయూత అందించే దిశగా సంఘం తరపున కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు డేరంగుల ఉదయకిరణ్, ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి చక్రవర్తిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర బిసి సంఘం కన్వీనర్ బి. జగదీశ్వరరావు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కొట్యాడ జగన్నాధంతోపాటు విశాఖపట్నానికి చెందిన న్యాయవాదులు బైపా అరుణ్‌కుమార్, గుడిపల్లి సుబ్బారావు, పాకా సత్యన్నారాయణ, చిగురుపల్లి బొసుబాబు, ఐఎం అహ్మద్, పలువురు న్యాయవాదులు, బిసి సంఘాల ప్రతినిధులు, రాజకీయ ప్రతినిధులు ఆభినందనలు తెలిపారు.

## ప్రతిఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొందాలి

తాళ్లరేవు: ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్ సురేష్‌బాబు అన్నారు. తాళ్లరేవు పంచాయతీ కార్యాలయంలో మీ ముంగిట్లో రవాణాశాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో ఎల్ ఎల్ఆర్‌పై అవగాహన సదస్సును సర్పంచి వాసంసెట్టి శ్రీనివాస్ అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ యువత వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలి, లైసెన్స్ పొందియుండాల న్నారు. లైసెన్స్ పొందేటప్పుడు నిర్లక్ష్యం చేయ డంవలన అనేక ఇబ్బందులు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఒక్కరికి లైసెన్స్ పొందాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. తాళ్లరేవులో 200 మంది యువకులు ద్విచక్ర వాహనాలకు లైసెన్స్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారని వారికి అన్‌లైన్‌లో పరీక్షలు నిర్వ హించి అర్హత ధృవపత్రాలను అందచేస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో మందాల సత్యనారా యణ, మల్లాడి వరదరాజు, టేకుమూడి లక్ష్మణ రావు, గుత్తుల మల్లేశ్వరరావు పలువురు నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగటిదిబ్బ, వెంకటేశ్వరమెట్ట వాసుల సమస్యకు శాశ్వత పరిష్కారం

### కలెక్టర్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: విశాఖ దక్షిణం, 20వ వార్డు అంగటిదిబ్బ, 28వ వార్డు వెంకటేశ్వరమెట్ట భూ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే వాసుపల్లి భరోసా ఇచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని, అందరికీ ఆమోద యోగ్యమైన పరిష్కారాన్ని చూసిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను గ్రీవెన్స్‌లో కలిసి అంగటిదిబ్బ, వెంకటేశ్వరమెట్ట సమస్యపై మాట్లాడారు.

సమస్యకు పరిష్కరించవల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సమస్యను వేగంగా పరిష్కరించాలన్నారు. టిడిపి నాయకు లు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, అంగటిదిబ్బ వాసులు, వెంకటేశ్వరమెట్ట వాసులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్

పార్వతీపురం : అధికారులు సమన్వయంతో ఫోకస్‌ఆప్రోచ్‌తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరి జవహర్‌లాల్ అధికారులను ఆదేశించారు. పార్వతీపురంలోని గిరిమిత్ర భవన్‌లో పార్వతీపురంలో డివిజన్ స్థాయి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్వతీపురం డివిజన్‌లో అన్ని గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఎంపిడిఓలు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటు ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాలలో నూటికి నూరు శాతం మంచినీరు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆయన అన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితమై వివిధ రోగాలు సంభవించు అవకాశం వుందని నాణ్యమైన నీటిని సరఫరా చేయడంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్యం విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రతీ గ్రామంలో ప్రజల మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలని అన్నారు.

డాక్టర్లు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. గిరిజనులు ఎక్కువగా వున్న పార్వతీపురం డివిజన్‌లోని అన్ని గ్రామాల్లోని మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా డాక్టర్లు పనిచేయాలని ఆయన సూచించారు. ఇమ్యూనైజేషన్ నూటికి నూరు శాతం జరగాలని, గర్బిణీల ప్రసవాలను ఆసుపత్రులనే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మలేరియా వ్యాధి సోకుండా చర్యలు చేపట్టాలని ఆయన డాక్టర్లను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన సూచించారు. టి.బి. రోగులకు పౌష్టికాహారం తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.500లు అందిస్తుందని, కొంతమంది టి.బి. రోగులకు బ్యాంకు ఖాతాలు లేనందున వారికి ఆర్థిక సహాయం అందడం లేదని, మండలాల వారీగా టి.బి. రోగుల జాబితాను మండలాభివృద్ధి అధికారులకు పంపించడం జరుగుతుందని, బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుని వారికి జిరో బ్యాలెన్స్ అకౌంట్‌లు ప్రారంభించి అకౌంట్ వివరాలను డిఎంఅండ్ హెచ్‌ఓకు పంపించాలని ఆయన సూచించారు.

ఉపాధిహామీ పథకం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పెద్ద ఎత్తున పనులు చేపట్టాలని ఆయన సూచించారు. వ్యవసాయం, వ్యవసాయానుబంధ రంగాల అభివృద్ధికి తొడ్పడే పనులు చేపట్టాలని ఉపాధిహామీ పథకంతో గ్రామాలలో మౌళిక వసతులు కల్పించడానికి ప్రాధాన్యతనివ్వాలని ప్రతీ గ్రామంలో నూరుశాతం సిసి రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు నిర్మించాలని, ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేయాలని, ఊరూర పశుగ్రాస క్షేత్రాలు, వాటర్ టబ్స్, చెత్త నుండి సంపద కేంద్రాలు, ఎన్‌టిఆర్ జలసిరి క్రింద బోర్లు వేయాలని సూచించారు.

జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ప్రణాళిక తయారు చేయడం జరిగిందని ప్రతి గ్రామంలో బ్లాక్ ప్లాంటేషన్ చేసేందుకు స్థలాలను గుర్తించి మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వసతిగృహాలు, పాఠశాలలు, హౌసింగ్ కాలనీలు, రైతుల పొలం గట్లపైన ఎక్కడ అవకాశం వుంటే అక్కడ మొక్కలు నాటేందుకు గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

ఈ సమావేశంలో జెసి-2 సీతారామారావు, జిల్లా పరిషత్ సిఇఓ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి బి.రాజగోపాల్, పిడి డిఆర్‌డిఎ సుబ్బారావు, పార్వతీపురం ఆర్డిఓ సుదర్శనదొర, ఇతర అధికారులు, ఎంపిడిఓలు, ఎపిఓలు, పంచాయతీరాజ్ ఎఇలు, పిహెచ్‌సి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అది వసతి కాదు... సవితి...

## సర్వ శిక్ష అభియాన్‌పై విద్యార్థుల పెదవి విరుపు



విజయనగరం: జిల్లా మైదాన ప్రాంత నలుమూలల నుండి ఆసరాలేని నిరుపేదలు జిల్లా పాలనాధికాలు తమ కష్టాలు తీరుస్తారని గంపెడాశతో తమ వినతి పత్రాలతో గ్రీవెన్సీకి వస్తారు. సోమవారం స్థానిక కంటోన్మెంట్ మున్సిపల్ హాస్టల్ విద్యార్థులు తమ వసతి గృహసమస్యలతో అలాగే వచాచరు. ఇది తగ నాలుగునెలలుగా సమస్యగానే మిగిలింది. ఈ వసతి గృహవ సర్వ శిక్ష అభియాన& నిర్వహణలో ఉంది. ఎంతసేపు అధికారులు తమని , తమ వైభవాన్ని చెప్పుకోవడమే కానీ, వారి పనితీరును ప్రశ్నించుకున్న పాపాన పోరు. దానికి ఉదాహరణే ఈ వసతి గృహం. నాలుగు నెలలుగా విద్యుత్ సౌకర్యలం లేదు. పదవతరగతి పరీక్షలు అలాగే రాశారు. గుడ్డిదీపాల్లో వారు చదువుతున్నారని తెలిసినా అధికారులు స్పందించలేదు. 2017లో ఆనాటి జిల్లా కలెక్టర్‌కు ఒక సోమవారం వారు గ్రీవెన్సీలో వినతిపత్రం ఇచ్చారు. అది బుట్టదాఖలా అయింది. కనీసం విద్యార్థులకు కంటిన్యూషనల్ ఆర్డర్ కూడా ఇవ్వలేదు. ఇక కరెంట్ లేకపోవటంతో నీటి సమస్య వచ్చింది. దానిని చుట్టుప్రక్కల వారి సహకారంతో రోడ్డుమీద నుంచి మోసుకుని హాస్టల్ మేడమీదకు తీసుకెళుతున్నారు. 94 మంది విద్యర్థులుండేవారు. ఈ బాధలు భరించలేక 40 మంది హాస్టల్ వదిలి వెళ్ళిపోయారు. మిగిలిన వారు తమ ఆర్థికస్తోమత ఇంతే అని సరిపెట్టుకుంటున్నారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ డా.పాండ్రంకి వెంకట రమణ ఈ సమస్యను జిల్లా గ్రీవెన్స్‌లో తెలపగా సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ పిలిచారు. అయినా గ్రీవెన్స సెల్‌కు ఎవరూ రాకపోవడంతో తగిన సమాధానం విద్యార్థులకు ఆయనే చెప్పారు. మాత్‌రూమ్‌లో రన్నింగ్ వాటర్ ఉండదు. పారిశుధ్య సమస్య ఇదే అని చెపందుకు అక్కడ దోమలు, పందులు నిత్యం అక్కడే ఉంటాయి. ఇక స్కూల్‌లో గదులు ఎప్పుడు పడిపోతాయో కూడా తెలీదు. భయం..భీతిని వారు నిత్యం చదువుతుంటారు. ఇకనైనా మమ్మల్ని పట్టించుకోండని వినతి ఇచ్చారు. ఈ మేరకు ఇదే సమస్యపై విద్యార్థులు పెద్ద ఎత్తున తరిలి వచ్చారు. నీడ్ స్వచ్ఛంధ సంస్థ డైరక్టర్ల పి.వేణుగోపాల్ వారి సమస్యలపై స్పందించి ఇంకా సమ్య పరిఅ్కారం కాకపతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# ఫిర్యాదులపై అధికారులు స్పందించాలి

విజయనగరం: స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో ఈ రోజు జరిగిన ప్రజా ఫిర్యాదుల వేదికలో బలిజిపేటకు చెందిన పెంకి తమ్మినాయుడు(73) తనకు వృద్ధాప్య పింఛను కోసం విన్నవించుకున్నాడు.

డెంకాడ ఎత్తిపోతల పథకం ద్వారా లబ్ధిపొందుతున్న రైతులు 300 ఎకరాల ఆయకట్టు నీరందిస్తున్న ఈ పథకం 180 కి.మీ దూరంలో అక్రమ ఇసుక తరలింపు వలన రైతులకు నీరు అందటం లేదని వాపోయారు. ఈ మేరకు రైతులు వినతి పత్రం అందించారు. జిల్లాలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు వేతన పెంపుదలకు ఉద్దేశించిన జి.ఓ నెం.151 త్వరగా విడుదల చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ఇక వ్యక్తిగత సమస్యలు కూడా వచ్చాయి. వాటిని సంబంధిత అధికారులలకు జాయింట్ కలెక్టర్ వెంకటరమణారెడ్డి పంపించి ఆదేశాలు జారీచేశారు.

# సంగీతం సప్తస్వర శోభితం - కాకుమాను రాజశిఖామణి

విజయనగరం: సంగీతం సప్తస్వర శోభితమని పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ కాకుమాను రాజశిఖామణి అన్నారు. ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో కొత్తఅగ్రహారం శారదా విద్యాపీఠ్‌లో జరిగిన సంగీత పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సప్తస్వరాలు మనసును పులకింపచేసే భగవత్‌ప్రసాదాలు అని సంగీతాన్ని ఆస్వాదించని జీవి ఉండదని అన్నారు. లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ ఘంటసాల, సుశీల, రామకృష్ణ, సాలూరు రాజేశ్వరరావు, హనుమంతరావు, ద్వారం వంటి మహనీయుల పాదధూళితో పవిత్రమైన విజయనగరం సంగీతానికి ఆలవాలమని అన్నారు. ఈ సందర్భంగా 2018 సంవత్సరానికి గాను సంగీతపురస్కారాలను ప్రముఖ సంగీత విద్వాంసులు మెహర్‌లత, ఎస్.ఉషాకామేశ్వరిలకు క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, కేబినెట్ సెక్రటరీ పిన్నింటి సూర్యనారాయణలు అవార్డులను ప్రదానం చేసారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పివిఎల్ సుబ్బారావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. వనితాక్లబ్ అధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నా ఊరు విజయనగరం సంస్థ వ్యవస్థాపకురాలు గుమ్ములూరి విశాలాక్షి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కెవి శ్రీనివాసరావు, సాంస్కృతిక సలహాదారు సి.హెచ్.సతీష్ పాల్గొన్నారు.

**అలరించిన సంగీత కచేరీ:**

కార్యక్రమంలో తొలుత సద్గురు సంగీతాలయ వ్యవస్థాపకురాలు ఎస్.ఉషాకామేశ్వరి, కౌముదీ పాణిగ్రాహి, కె.శ్రీజగన్నాథ్‌లు మహాగణపతిం, గోవిందా గోవిందా, శ్రీమన్నారాయణ శ్రీమన్నారాయణ, భో శంభో గీతాలను ఆలపించగా, మెహర్ మ్యూజిక్ అకాడమీ స్థాపకురాలు మెహర్‌లత, టి.హారిక, ఎన్ జె పి చంద్రిక, సి.హెచ్.శ్రీవర్షిత, కె.సత్య వాగ్దేవి, కె.ఉదయశ్రీల, కె.శ్రీనిధి బృందం తెలిసితే మోక్షము, అమ్మలాల, అక్కలాల అంటూ చక్కటి కీర్తనలను ఆలపించారు. వయోలిన్‌పై కె.విజయలక్ష్మి, మృదంగంపై హృషీకేశం వాద్య సహకారాన్ని అందించారు.

# కన్నులపండువగా నృత్యోత్సవం

విజయనగరం: ఎలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జరిగిన నృత్యోత్సవం కన్నులపండువగా జరిగింది. ఎం.మానస జ్యోతి నృత్యదర్శకత్వంలో శ్రీ సాయి లలితా నృత్యకళానికేతన్‌కు చెందిన కె వి ఎస్ మోహనిక, కె.నిఖిత, జి.సత్యలత, బి.వర్షిణి, పి.తేజస్విని బృందం ఒక పరికొకపరి, గణనాయక, కృష్ణం కలయసఖి సుందరం, నగుమోము, కులుకల నడువగా అమ్మలారా, ధింతార ధినన గీతాలకు నృత్యం చేయగా, శారదా విద్యాపీఠ్‌కు చెందిన విద్యార్థినులు ఎ.సాయిచంద్రిక, పి.నిఖిత, ఎ.సాయిలహరి, కె.ప్రశాంతి, ఎం.చాందిని, జి.జయశ్రీ, ఎ.సహస్రి, పి.వర్షిత, కె.ధరణి బృందం ఎలా ఎలా తెలుపను, గుండె ఆగిపోతోంది, రంగు రంగు కళ్లజోడు, రండక రండక, డోలు బాజా,

దారి చూడు తదితర గీతాలకు చక్కటి నృత్యప్రదర్శన గావించారు.

## శ్రీజగన్నాధస్వామికి ప్రత్యేక పూజలు

విజయనగరం: స్థానిక సంతపేట శ్రీజగన్నాధస్వామి వారి ఆలయంలో శనివారం ఏకాదశి పురస్కరించుకునిస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పన్నిర్ల ఆళ్వార్లలో ప్రముఖులైన శ్రీపెరియాళ్వార్ (విష్ణుదత్తులు)దివ్యనక్షత్ర దినోత్సవంగా తిరుమలతిరుపతి దేవస్థానం ద్రవిడ వేద పండితులు గుదిమెళ్ళ అనంత వెంకట జగన్నాధస్వామి పర్యవేక్షణలో పంచామృత స్నపన,తిరుమంజపం, పెరియాళ్వార్ తిరుముడి, తీర్ధప్రసాద వితరణ జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వెంకట రమణాచార్యులు, పవన్ కళ్యాణ్ మరియు శ్రీ జన్నాధస్వామి సేవా సమితి సభ్యులు, కె.ప్రకాష్, బాబాజీ, ఆనందరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 27న

## ఎమ్మెల్యే ఈశ్వరి రాక

కొయ్యూరు : ఈ నెల 27న బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని, కావున మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని స్థానిక ఎంపిడిఒ జానకి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే కొన్ని సంక్షేమ పథకాలు ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు. కావున విధిగా మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

## పిహెచ్‌సి సీనియర్‌అసిస్టెంట్ నియామకం

రోలుగుంట : స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్‌గా ఎస్.వెంకటలక్ష్మి నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వహించే కె.సూర్యనారాయణ పెందుర్తి పిహెచ్‌సికి బదిలీ అయ్యారు. దీంతో అక్కడ పని చేస్తున్న వెంకటలక్ష్మికి రోలుగుంట బదిలీ చేస్తూ ఆరోగ్యశాఖ ఆర్‌డి సావిత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె విధుల్లో చేరారు.

## అరకొరగానే పుస్తకాలు

యలమంచిలి రూరల్ : ప్రభుత్వ పాఠశాలలు తెరిచే నాటికి పూర్తిస్థాయిలో పుస్తకాలు పంపిణీ చేస్తామని విద్యాశాఖ గొప్పలు చెప్పింది. అయితే విద్యా సంవత్సరం ప్రారంభమై కొద్ది రోజుల తర్వాత పుస్తకాలు మండల కేంద్రానికి చేరాయి. పుస్తకాలు సరఫరా ఆలస్యమైందని అనుకుంటే ఆపై పూర్తిస్థాయిలో రాలేదు. అరకొరగా వచ్చిన పుస్తకాలను ఏ విధంగా పంపిణీ చేయాలో అని మండలవిద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు. యలమంచిలి మండలంలో 45 వరకూ ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో చదువుతున్న విద్యార్థులకు సుమారు 30వేల పుస్తకాలు అవసరం ఉందని మండల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. గత వారం సుమారు 9 వేల పుస్తకాలు మాత్రమే మండల కేంద్రానికి వచ్చినట్లు ఎంఆర్‌పిల ద్వారా తెలిసింది. అయితే ఈ ఏడాది ఎండల పుణ్యమా అని వారం రోజుల పాటు వరుస సెలవులు రావడంతో పుస్తకాల సమస్య పెద్దగా తలెత్తలేదు. కానీ సోమవారం మళ్లీ పాఠశాలలు తెరచుకున్నాయి. దీంతో అరకొర పుస్తకాలు పంపిణీ ఎలా చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే పుస్తకాలను, యూనిఫాంలను పూర్తి స్థాయిలో సకాలంలో అందించేలా విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అలరించిన సంగీత సమ్మేళనం

విజయనగరం: ప్రపంచ సంగీత దినోత్సవ సందర్భంగా గురజాడ కళాభారతిలో ఫ్రెండ్స్‌ఫైనార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 511వ సంగీత సభ జరిగింది. వాద్య సంగీత సమ్మేళం నిర్వహించారు. 14 మంది ప్రముఖ కళాకారుల నాదస్వరం, డోలు, వేణువు, వాయులీనంతో పాటు పాశ్చాత్య వాయిద్యాలతో కళాకారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా సభకు వ్చేసిన ఆకాశవాణి ప్రొగ్రాం ఎగ్జిక్యూటర్(మ్యూజిక్) కె.వి.రావును సత్కరించారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ తాళ, లయల సమన్వయంతో త్యాగరాజు సంగీతంలో చేసిన కృషిని వివరించారు. సంస్థ అధ్యక్షులు డి.సర్వేశ్వరరావు, సంస్థ నిర్వాహకులు ఎం.రవి. కె.ప్రకాష్, రాధికా మంగిపూడి, గుమ్ములూరి విశాలాక్షి తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా కళాకారులను, ప్రేక్షకులలను సంగీత విభావరి అలరించింది.

# బీసీలకు నైపుణ్యానికి శిక్షణ

విజయనగరం : ఏపి వెనుక బడిన తరగతుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బి.సి యువతకు జయంఆర్ గ్రూప్‌నకు చెందిన రక్ష సెక్యురిటీ సర్వీసెస్ ద్వారా నైపుణ్యాభివృద్ధి పథకం క్రింద ఉచిత శిక్షణకు ఎంఇక కార్యక్రమం ఈ నెల 26 వతేదీన జరుగుతుందని జిల&ఆల కలెక్టర్ డా. ఎం.హరి జవహర్‌లీల్ పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై 2015 జూన్ నాటిఇ 18 నుండి 35 సంవత్సరాలు మధ్య వయసుగల అభ్యర్థులు సెక్యూరిటీ గార్డ్స్, రైల్వే ప్రొటక్షన్ పక్లర్స్, లైట్ మోటారు వెహికల్ కేటగిరిలో శిక్షణ పొందవచ్చని తెలిపారు. సెక్యూఇటీ గార్డ్స్‌కు 20 నుండి 32 ఏళ్ళు మధ్య వయసుతో పాటు 166 సె,మీ ఎత్తు, 78 నుండి 83 సె.మీ.ఛాతీ ఉండాలన్నారు. రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్‌కు 18 నుండి 25ఏళ్ళు మధ్య వారు పురుషులకు ఎత్తు 165 సె.మీ, ఛాతి 80 నుండి 85 సె.మీ ఉండాలని మహిళలైతే 157 సె.మీ ఎత్తు ఉండాలన్నారు లైట్ మోటారు వెహికల్‌కు 18 నుండి 3 సం.లు వయసుతో పాటు 164 నుండి 165 సె.మీ ఎత్తు, 77.82 సె.మీ ఛాతిఉండాలన్నారు.

పై అర్హతగలిగిన బి..సి తరగతులకు చెందిన నిరుదోయగ యువతీ, యువంకులు ఈనెల 26వ తేదీ ఉదయం 10.30 గంటలకు డిఆర్డఇఎ ఆవరణలో గల బి.సి కార్పొరేషన్, కార్యనిర్వాహక సంచాలకులు వద్ద సంబంధిత అర్హతలగల ధృవపత్రాలతో హాజరుకావాలని తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్థులుఅనంతపురంరక్ష అకాడమిలో శిక్షణ పొందవలసి ఉంటుందని ఇతర వివరాలకు రక్ష టెక్నో సెక్యూరిటీ సర్వీసెస్ ఫోన్ నెంబరు: 99515 68899 కు గానీ, బి.ఇ కార్పరేషన్ నెంబరు 08922-271806కుగాని బి.సి.కార్పరేషన్ నెంబరు: 08922-274189 కు గాని సంప్రదిచ్చవచ్చని తెలిపారు.

### రూ.13కోట్లతో

## ఇందిరా ప్రియదర్శిని స్టేడియం అభివృద్ధి



విశాఖపట్నం: జివియంసి కమిషనర్ హరినారాయణన్‌ను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ గ్రీవెన్స్‌లో కలిసి మాట్లాడారు. జగదాంబ-పాత పోస్టాఫీసు 60 అడుగుల రోడ్డు పనులను వేగవంతం చేయాలన్నారు. 60 అడుగులు రోడ్డు వస్తే ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతా యన్నారు. స్థానికుల జీవన స్థితిగతులు మెరుగు పడతాయని, రూ.13కోట్లతో చేపడుతున్న ఇందిరా ప్రియ దర్శిని పనులను వేగవంతం చేసి, క్రీడాకారులకు చేయూత అందించాలన్నారు. స్టేడియం చుట్టూ హాకర్స్ జోన్ ఏర్పాటు చేస్తే నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి దొరుకుతుందని, అన్న క్యాంటీన్ల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.

21వవార్డులో వున్న బోడి బంగ్లాను 29వవార్డుకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

# అలరించిన వేణుగానం



అనకాపల్లి : పట్టణంలో రావుగోపాలరావు కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి జరిగిన ఫ్లూట్ ఫంక్షన్ కళాప్రియులను ఓలలాండించింది. ప్రముఖ వేణుగాన నిపుణులు తాళ్ళూరి నాగరాజు బృందం తమ ప్రదర్శనతో అందరిని కట్టి పడేసారు. డైమండ్ హిట్స్, సాంస్కృతిక శాఖ, ఆధ్వర్యంలో నిర్వహించిన వేణుగాన విభావరి సుమారు మూడు గంటల పాటు సాగింది. ముందుగా, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణం నలుమూలల నుండి పెద్ద ఎత్తున కళాభి మానులు డైమండ్ హిట్స్ సభ్యులు పాల్గొన్నారు. కళాకారుడు నాగరాజు ఫ్లూట్ ద్వారా ఆలపించిన, కచేరిలో సుమారు 20 కి పైగా పాటలు పాడారు. ప్రేక్షకులను మంత్రముగ్ధులుగా చేసేలా వేణు నాదాన్ని వినిపించారు. అనంతరం నాగరాజు దంపతులను మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, సంస్థ ప్రతినిధి దాడి రత్నాకర్‌లు సత్కరించారు. అలాగే బృంద సభ్యులను కూడా అభినందిం చారు. ఈ సందర్భంగా వారు దాడి వీరభద్రరావు మాట్లాడుతూ ప్రతిభకు పట్టం కట్టాల్సి ఉందన్నారు. నాగరాజు తన ప్రతిభతో రాష్ట్రపతి అబ్దుల్ కలాం, వాజ్‌పేయి వంటి ఎందరో ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్నారని కొనియాడారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం కళారత్న బిరుదుతో సత్కరించిందని గుర్తుచేశారు. నాగరాజుకు ఈ సందర్భంగా వేణుగాన విశారధ బిరుదును ప్రధానం చేసారు. కార్యక్రమంలో దాడి రత్నాకర్, అరసబిల్లి సూర్యనారాయణ మూర్తి ఆలయ ప్రధాన అర్చకులు శంకరశాస్త్రి, విజయనిర్మాణ్ సంస్థ ప్రతినిధులు కర్రి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం అర్జీలను త్వరగా పరిష్కరించాలి : ఆర్డీవో



వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో

నర్సీపట్నం : మీకోసం కార్యక్రమంలో దాఖలైన దరఖాస్తులు ఫిర్యాదులపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి వి.విశ్వేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిష్కారం కాని అర్జీలను అందుకు గల కారణాలను వివరిస్తూ తెలియజేయాలన్నారు. కోటవురట్ల గ్రామానికి చెందిన మళ్ళ వెంకటరమణ తనకు చెందిన భూమి రెవెన్యూ రికార్డులలో దేవాదాయ శాఖకు చెందినట్లుగా నమోదైందని దానిని సరి చేయవలసిందిగా విన్నవించుకుంటూ దరఖాస్తు సమర్పించారు. మాకవరపాలెం గ్రామానికి చెందిన వడ్డాది అప్పారావు తనకు చెందిన భూమి అడంగల్‌లో తప్పుగా నమోదైందని, తామరం గ్రామంలో తనకు చెందిన 123/25 సర్వే నంబరు గల తన భూమిలో కొండల అగ్రహారానికి చెందిన ఇమ్మాన్యుయేల్ సంస్థ అక్రమంగా భవన నిర్మాణం చేశారని, రెల్లి కులస్థుడైన తనకు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు సమర్పించారు. నర్సీపట్నం అయ్యన్న కాలనీకి చెందిన కట్టమూరు రాజు తాను ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిని కట్టుకోవడానికి విద్యుత్ తీగలు అడ్డుగా ఉన్నాయని వాటిని తొలగించవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.

వీటన్నింటి పై విచారణ చేయవలసిందిగా సంబంధిత తహశీల్దార్లను వివిధ శాఖల అధికారులకు ఆర్డీవో ఆదేశించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# జివిఎంసి గ్రీవెన్సుకు 129 ఫిర్యాదులు



విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 129 ఫిర్యాదులు అందాయి. కమిషనర్ హరి నారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 129 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 30 ఫిర్యా దులు అందాయి. ఒకటవ జోన్ కు సంబంధించి 8, నాలుగవ జోన్‌కు సంబంధించి 9, ఐదవ జోన్‌కు సంబంధించి 76, ఆరవ జోన్‌కు సంబంధించి 6 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 22, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 9, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 41, యుసిడి విబా గానికి సంబంధించి 5, అదనపుకమిషనర్ (జనరల్)/ సి సెక్షన్ విభాగానికి సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 36, ఇతరులకు సంబంధించి 15 పిర్యాదులు అందాయి.

# టిఎస్సార్ ఉచిత వైద్య శిబిరాలు

విశాఖపట్నం: రాజ్యసభ సభ్యులు డా.టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సంచార వైద్యశాలల ద్వారా 326మందికి సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఊటగెడ్డ, గొడారి గోతులు, ప్రేమ సమాజం, అప్పన్నపాలెం, వాంబే కాలనీ, ఇందిరా కాలనీ తదితర ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

# పాడిరైతులకు బోనస్ పంపిణీ



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో విశాఖడెయిరీలో పాలు వేస్తున్న పాడిరైతులకు ఏరువాక సందర్భంగా వ్యవసాయ పెట్టుబడి నిమిత్తము బోనస్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. రెండు వందల నలభైఎనిమిదిమందికి మూడులక్షల మూపై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై ఏడు రూపాయలను సర్పంచ్ చుక్క రామునాయుడు చేతులు మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పైలశ్రీనువాసురావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పైలరామచంద్రరావు, పాలసంఘం ప్రెసిడెంట్ కూంద్రపుచినబాబు, పోతల అప్పలనాయుడు, బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం (ప్రజావాణి 205 దరఖాస్తులు)

## డయల్ యువర్ కలెక్టర్‌కు 12 ఫోన్‌కాల్స్



విశాఖపట్నం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. మీకోసం కార్యక్రమానికి 205 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసి-2 డా.సిరి, డిఆర్ఓ చంద్రశేఖరరెడ్డి, ఎస్‌డిసిలు గోవిందరాజులు, సత్తిబాబు మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్‌కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల మంజూరు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్‌కు 12 ఫోన్‌కాల్స్**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫోన్‌కాల్స్ ద్వారా బాధితులు తమ వినతులను విన్నవించుకున్నారు. జాయింట్ కలెక్టర్-2 డా.సిరి ఫోన్‌కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

మధురవాడ నుండి వచ్చిన ఫోన్‌కాల్‌లో 329 సర్వే నెంబరుకు సంబంధించిన 22ఎలో ప్రభుత్వ భూమిని పెట్టారని, మరలా తొలగించారని, దీనిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని విచారణ అధికారిని పెట్టి తగు చర్యలు తీసుకోవల్సిందిగా కోరారు.

చోడవరం నుండి గుత్తాడ సంతోష్ ఫోన్‌లో మండలంలో ఇసుక అక్రమ రవాణా జరిగిపోతుందని తగు చర్యలు తీసుకోవల్సిందిగా కోరారు. జాయింట్ కలెక్టర్-2 డా.సిరి, సంబంధిత శాఖల అధికారులను వారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దళిత మహిళ శక్తి అధ్వర్యంలో ధర్నా




దేవరాపల్లి : మండలంలోని గరిసింగి పంచాయతీ శివారు ఎలంబైలు, రేగులబంద, చింతలపాలెం, సంతపాలెం గ్రామాలకు రోడ్డు ,తాగునీటి సదుపాయం కల్పించాలని దళిత మహిళ శక్తి అధ్వర్యంలో గిరిజనులు మండల కేంద్రం దేవరాపల్లి లో ధర్నా చేశారు .ఈ సందర్భంగా సంఘ జిల్లా నాయ కురాలు జి .మరియమ్మ మాట్లడుతూ గిరిజన గ్రామా లకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు వివక్ష చూపుతున్నారని ,ఎన్నికులా సమయంలో సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తారని ఆరోపించారు. ఈ గ్రామాలకు రోడ్డు ,తాగునీటి సదుపాయాలతో పాటు రేషన్ డిపోను ఎర్పాటు చేయలని డిమాండు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మనవహారం నిర్వహించి,తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి. బాలయోగి, కె.ఈశ్వరరావు, అర్.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులు అందరికీ గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: గ్రామ స్వరాజ్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఉజ్వలా యోజన పథకం కింద అర్హులందరికీ గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల అధికారులు, జిసిసి డిపో మేనేజర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై జిల్లాలో ఉజ్వల యోజనా పథకం అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య అభియాన్ కింద జిల్లాలో గుర్తించిన 618 గ్రామ పంచాయితీల్లో 77 గ్రామ పంచాయితీలు ఏజెన్సీ ప్రాంతంలోనున్నాయన్నారు. ఏజెన్సీతో పాటు మైదాన ప్రాంతంలోని 618 గ్రామ పంచాయితీలో శతశాతం ఉజ్వలా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీలోని 77 గ్రామాలకు సంబంధించి డిపో మేనేజర్లు, వారి సిబ్బంది ఈ పోర్టల్‌లో ఏవిధంగా ఫీడ్ చేయాలో ఆయిల్ కంపెనీల ప్రతినిధులు శిక్షణనివ్వాలన్నారు.

గ్రామ స్వరాజ్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 618 గ్రామ పంచా యితీల్లో ఏడు పథకాలను అమలు చేయడం జరుగుచున్న దన్నారు. పౌర సర ఫరాల అధికారులు, జిసిసి డిపో మేనేజర్లు, ఆయిల్ కంపె నీల ప్రతినిధుల సమన్వయంతో వ్యవ హరిస్తూ ప్రధానమంత్రి ఉజ్వలా యోజనా పథకాన్ని పటి ష్టంగా అమలు పరుస్తూ ఆగస్టు 15కల్లా శతశాతం లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సర ఫరాల అధికారులు నిర్మలా భాయి, సువార్తావాణి, సహాయ పౌర సరఫరాల అధికారులు, జిసిసి డిపో మేనేజర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కార్మికులు సంఘటితం కావాలి

## సహకార పోరుబాటలో చలసాని.... రామకృష్ణ పిలుపు



అనకాపల్లి : తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికులు సంఘటితం కావలసిన అవసరం ఎంతైనా ఉందని, ప్రత్యేక హెూదా సాధన సమితి కన్వినర్ చలసాని శ్రీనివాసరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని వెంకుపాలెం గ్రామంలో సోమవారం సహకార పోరు బాట కార్యక్రమం జరిగింది. ప్రజా రాజకీయవేదిక కన్వినర్ కనిశెట్టి సురేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా హాజరైన చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ 13వేల మంది, షేర్ హెూల్డర్‌లు, 4 వేల మంది రైతులు, 1000 మంది కార్మికులు సంఘటితమై పోరాడితే తప్ప ప్రభుత్వం దిగిరాదని అన్నారు. పోరాడి తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆదునీకరణ జరగాలంటే పోరాటమే శరణ్యమన్నారు. రైతులు, కార్మికులు చేసే పోరాటానికి తన సంపూర్ణ సహకారం ఎల్లవేళల ఉంటుందని ప్రకటించారు. ప్రభుత్వ రైతుల ఓట్లతో ఎన్నికై ఎందుకు వారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందే అంతుపట్టడం లేదన్నారు. ఎన్నికల హామీల్లో సుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామీ ఇచ్చి, పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో ఆరు సహకార సుగర్ ఫ్యాక్టరీల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అలాగే సిపిఐ రాష్ట్ర నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ ప్రైవేటీ కరణకు ప్రభుత్వం పూనుకునేందుకే, సహకారంలో నడుస్తున్న సుగర్ ఫ్యాక్టరీలను పట్టించుకోవడం లేదన్నారు. నెల్లూరు వద్ద, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం వలన, సహకార సుగర్ ఫ్యాక్టరీలు మూతపడే పరిస్థితి నెల కొందన్నారు. భవిష్యత్‌లో దశలవారీగా సహకార రంగాన్ని పట్టించుకోకుండా వదిలేసే ప్రమాదం లేకపోలేదన్నారు. రైతులు అన్యాయానికి గురవుతారన్నారు.

రైతులకు, కార్మికులకు అందాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. అలాగే ఏపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు కేశవరావు తదితరుతలు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల, సహకార రంగం పట్ల వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వారి ఆగ్రహానికి రాబోయే ఎన్నికలలో గురికాకతప్పదని హెచ్చరించారు. ముందుగా, రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ రద్దు చేయాలి

## గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో




అనంతగిరి : అ క్రమ మైనింగ్ రద్దు చేయాలని సోమవారం డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు.

ఈ సందర్భంగా గంగరాజు మొసియలు మాట్లాడుతూ గిరి జనుల ఓట్లతో గెలిచిన కొంతమంది ప్రజా ప్రతినిధులు మైనింగ్ మాఫియా లేండ్ మాఫియా తో కుమ్మక్కై గూడ నిమల పాడు గ్రామంలో అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని విమర్శించారు ముందు కొచ్చి అడిగినవారి పై అధికార అండతో పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వారు చేస్తున్న అక్రమ మైనింగ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కొండల రావు జ్యేష్ట వెంకటరమణ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో భద్రతా నియమాలు పాటించకుంటే కఠిన చర్యలు

## ఎస్‌పి రాహుల్ దేవ్ శర్మ హెచ్చరిక



అచ్యుతాపురం : సెజ్‌లో గల పరిశ్రమలలో తప్పని సరిగా భద్రతా నియమాలు పాటించాలని లేకుంటే యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ దేవ్ శర్మ హెచ్చరించారు. సోమవారం స్థానిక ఏ.పి.ఐ.ఐ.సి స్పెషల్ ఎకనామిక్ జోన్ కార్యాలయంలో పరిశ్రమల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీ పరిశ్రమలో కార్మికులందరికీ తప్పని సరిగా హెల్మెట్, సేఫ్టీ డ్రెస్, భద్రత కల్పించాలని సూచించారు. కార్మికులను తీసుకువెళ్లే వాహనాలు భద్రతా ప్రమాణాలు పాటించేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అనుభవం గల, మధ్యం సేవించని, బస్సు డ్రైవర్లను విదుల్లోకి తీసుకోవాలన్నారు. పరిశ్రమల్లో పని చేసే కార్మికులను తీసుకువెళ్లే బస్సు మార్గంలో మలుపులున్న చోట, చీకటి ప్రదేశాల్లో విధ్యుత్ బల్బులు ఏర్పాటు చేయటానికి స్థానిక ఆయా గ్రామాల పంచాయితీ సర్పంచ్‌లతో యాజామాన్యాలు సంప్రదించి విధ్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల పరిధిలో పోలిస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని స్థానిక పోలీసులకు ఆదేశించారు. వాహనాల వేగ నియంత్రణకు స్పీడో మీటర్, డ్రంక్ & డ్రైవ్ మెసిన్ స్థానిక ఎస్ఐ తారకేశ్వర్రావుకు ఆయన అందజేసారు. పరిశ్రమల్లో ఏర్పాటు చేసిన ప్రైవేట్ సెక్యూరిటీ వ్యక్తులు స్థానికే తరరలు అయినప్పుడు విధిగా వాల్లు ఏ రాష్ట్రం, నివాసము, స్థానిక పోలీసు స్టేషన్ నుండి సర్టిఫికేట్ తప్పని సరిగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎ.ఎస్.పి కె.అరీఫ్ హాఫీజ్, ఎస్.బి డి.ఎస్.పి. వై.వి.రమణ, ఎస్.బి సి.ఐ. పి.వినరసింహారావు, యలమంచిలి సి.ఐ కె.విజయ్‌నాథ్, నక్కపల్లి సి.ఐ రుద్రశేఖర్, స్థానిక ఎస్ఐ తారకేశ్వర్రావు, ఏ.పి.ఐ.ఐ.సి జెడ్.ఎమ్ నాగేశ్వర్రావు, అసిస్టెంట్ మేనేజర్ హరినాథ్, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అవయవమార్పిడి అవగాహన శిబిరం



విశాఖపట్నం : నాలుగేళ్ళలో అనేకమందికి అవయవ దానం ద్వారా సమకూరిన అవయవాలను రోగులకు విజయవంతంగా అమర్చామని డాక్టర్ సి.వి.రావ్ అన్నారు. సోమవారం ఆయన ఆరిలోవ పినాకిల్ ఆస్పత్రిలో ఏర్పాటైన అవయవాల మార్పిడి అంశంపై వర్క్‌షాపును ప్రారంభించిన అనంతరం విలేకరులతో సమావేశమయ్యారు. అధిక సంఖ్యలో రోగులు గుండె, కాలేయం, ప్యాంక్రాన్, మూత్రపిండాలు వంటి అవయవాలు లభ్యం కాక మరణిస్తున్నారన్నారు. జీవన్‌ధాన్ సీఈఓ డా.కృష్ణమూర్తి మాట్లాడుతూ ఏపీలో గుండె, ఊపిరితిత్తులు మార్పిడి చేసే నిపుణుల కొరత వుండడం వల్ల తమిళనాడు, తెలంగాణ ప్రాంతాలకు ఈ అవయవాలను అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నెఫ్రాలజిస్టు డా.కల్యాణ్ చక్రవర్తి, డా.చలపతిరావు పాల్గొన్నారు. అనంతరం పినాకిల్ ఆసుపత్రికి ఇటీవల అవయవ దానం చేసిన దాతల కుటుంబసభ్యులకు డా.సి.వి.రావు సన్మానించారు.

# జీతాలు చెల్లించాలని అంగన్వాడీలు ఆందోళన

కొయ్యూరు : 14 నెలలుగా జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీలు సిడిపిఒ కార్యాలయం వద్ద బైటాయించి ఆందోళన చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.అప్పలనాయుడు, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్.సూరిబాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 నెలలుగా జీతాలు ఇవ్వకపోతే ఏం తిని ఉద్యోగాలు చేస్తారని ప్రశ్నించారు. గత నాలుగు నెలలుగా జీతం కోసం ఆందోళన చేస్తున్నా ఫలితంలేదని, అందువలన ఈ ఆందోళన చేయాల్సి వస్తుందనానరు. జీతాలు వెంటనే మంజూరు చేయాలని లేదంటే సిడిపిఒ కార్యాలయం ముందు బైటాయించడం జరుగుతుందన్నారు. ఈ విషయమై సిడిపిఒ గౌతమి 10 రోజుల్లో జీతాలు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

RAMANUJAN & RAMAN
Dwarakanagar- Gopalapatnam-Sujathanagar
98850 80592
OFFERS COACHING for
IIT - NEET - BITSAT

# ప్రపంచకప్ నమూనాల్లో డ్రగ్స్ సరఫరా..

## గుట్టు రట్టు చేసిన పోలీసులు



బ్యూనోస్ ఎయిర్స్ (అర్జెంటీనా): యావత్తు ప్రపంచమంతా ఫిఫా ప్రపంచకప్ పోటీల్లో మునిగి తేలుతోంది. ఇదే ఆసరాగా చేసుకుని కొంతమంది తమ చీకటి వ్యాపారంలో లాభాలు అర్జించాలని ఆశపడు తున్నారు. ఫిఫా ప్రపంచకప్ పోటీలో విజేతగా నిలిచే జట్టుకు ఇచ్చే ట్రోఫీ నమూనాలో డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడ్డారు ఆరుగురు వ్యక్తులు.

వివరాల్లోకి వెళితే...అర్జెంటీనాలోని ఐసిడ్రో జూదశాలలో పోలీసు అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వారు 1.5 కేజీల కొకైన్, మరిజునాను స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి కస్టడీకి తరలించారు. ప్రస్తుతం రష్యా వేదికగా ఫిఫా ప్రపంచకప్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలను అర్జెంటీనా అభిమానులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఫిఫా ప్రపంచకప్ ట్రోఫీల నమూనాల్లో డ్రగ్స్‌ను సరఫరా చేస్తే ఎవరూ అనుమానించరని వారు భావించారు. దీంతో వారు ట్రోఫీల లోపల డ్రగ్స్‌ను ఉంచి ఎగుమతి చేయాలనుకున్నారు. కానీ, ముందుగానే సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ప్రస్తుత ఫిఫా ప్రపంచకప్ పోటీల్లో గ్రూప్-డిలో ఉన్న అర్జెంటీనా ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఒక్కటి కూడా గెలవలేదు. ఒక మ్యాచ్‌ను డ్రాగా చేసుకోగా మరో మ్యాచ్‌లో ఓటమిపాలైంది. దీంతో కేవలం ఒకే ఒక్క పాయింట్‌తో అర్జెంటీనా పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో కొనసాగుతోంది.

# నీలాకాశంలో నిఘా పక్షులు..!



న్యూఢిల్లీ : శత్రుదేశాలపై నిఘా వేసేందుకు చైనా కొత్త అస్త్రాలను సిద్ధం చేసుకొంది. ఇందుకోసం పక్షులను పోలిన డ్రోన్లను సిద్ధం చేస్తోంది. వీటికి డవ్(పావురం) అనే పేరు పెట్టింది. ఇప్పటికే దాదాపు 30 ప్రభుత్వ, సైనిక రంగ సంస్థలు వీటిని వినియోగిస్తున్నాయని సౌత్ చైనా మార్నింగ్ పోస్టు తెలిపింది. చైనా వీటిని మంగోలియా, రష్యా, కజకిస్థాన్, తజకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, భారత్ సరిహద్దుల్లో వినియోగిస్తోందని పేర్కొంది.

పక్షిని పోలి ఉండే ఈ రొబోటిక్ డ్రోన్లలో హై డెఫినేషన్ కెమెరా, జీపీఎస్ యాంటీనా, ఫ్లైట్ కంట్రోల్ సిస్టమ్, శాటిలైట్ డేటా లింక్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. వీటి బరువు 200 గ్రాములకు మించదు. వీటిని ఒకసారి గాల్లోకి లేపితే దాదాపు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో 30 నిమిషాలపాటు ప్రయాణించగలవు. ఇవి తక్కువ ఎత్తుల్లో ప్రయాణించడంతో రాడార్లు కూడా గుర్తించలేవు.

బలమైన గాలులకు, మంచుకు తట్టుకొనే విధంగా తీర్చిదిద్దేందుకు పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని సాంగ్‌బీఫెంగ్ అనే ప్రొఫెసర్ పర్యవేక్షిస్తున్నారు. బీఫెంగ్ ఇప్పటికే జె-20 స్టెల్త్‌జెట్ విమానాల అభివృద్ధి ప్రాజెక్టులో సీనియర్ సైంటిస్టుగా చేస్తున్నారు.

**పక్షులను తలపించేలా..**

ఈ నిఘా డ్రోన్లు కూడా పక్షుల్లాగానే రెక్కలను ఆడించగలవు. దూరం నుంచి చూస్తే వీటిని పక్షిగానే భ్రమిస్తారు. పక్షులు చేసే 90శాతం పనులను ఇది అనుకరిస్తుంది.

# టీ-20 ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల

దుబాయ్: మహిళల క్రికెట్‌ను అమితంగా ఇష్టపడేవారికి శుభవార్త. అంతర్జాతీయ క్రికెట్‌లో మరో భారీ సమరానికి త్వరలో తెరలేవనుంది. మహిళల టీ-20 వరల్డ్ కప్ షెడ్యూల్‌ని ఐసీసీ సోమవారం విడుదల చేసింది. ఈ మెగా టోర్నమెంట్ ఈ ఏడాది నవంబర్‌లో జరుగ నుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ వెస్టిండీస్, మూడు సార్లు ప్రపంచకప్ విజేతలు ఆస్ట్రేలియా, ఐసీసీ మహిళ వరల్డ్ కప్ ఛాంపియన్స్ ఇంగ్లండ్‌తో సహ ఇండియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా.. ఇలా పది దేశాలు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటాయి. వెస్టిండీస్ వేదికగా ఈ టోర్నమెంట్ జరుగనుంది. అయితే అంతకు ముందు ఈ టోర్నమెంట్ కోసం జరిగే క్వాలిఫయర్ మ్యాచ్‌లు జూలై 7 నుంచి 14 వరకూ నెదర్లాండ్స్‌లో జరుగుతాయి.

## అధునాతన సదుపాయాలతో

# పేరం ఆదిత్య వైట్ ఫీల్డ్ ప్రీమియం

## 200 ఎకరాల్లో మెగా వెంచర్‌కు భూమిపూజ



శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహిసుస్తున్న చైర్మన్ పేరం హరిబాబు

విశాఖ సిటీ : అందరికీ అందుబాటు ధరల్లో ఉండే విధంగా సౌతిండియాలోనే పేరు గాంచిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థ పేరం గ్రూప్ వారి పేరం ఆదిత్య వైట్ ఫీల్డ్ ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ ఎక్స్‌టెన్షన్ లే అవుట్‌కు తగరపువలస వై జంక్షన్ జాతీయ రహదారిలో ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ మెగా వెంచర్‌కు పేరం గ్రూప్ చైర్మన్ పేరం హరిబాబు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఛైర్మన్ పేరం హరిబాబు మాట్లాడుతూ పేరంలో ఇల్లు అంటే స్వర్గంలో ఉన్నట్లేనని అన్నారు. తమ సంస్థ ముఖ్యోద్దేశాలను వివరిస్తూ పేరం ఆదిత్య వైట్ ఫీల్డ్ ప్రీమియం 200 ఎకరాల్లో, గేటెడ్ కమ్యూనిటీ హాలుతో నిర్మిస్తున్నామని. భోగాపురం ఎయిర్‌పోర్టుకు కేవలం ఐదు నిముషాల్లో పయనమవ్వవచ్చునన్నారు. అత్యాధునిక సదుపాయాలతో దీనిని నిర్మిస్తున్నట్లు సంస్థ చైర్మన్ పేరం హరిబాబు పేర్కొన్నారు. స్విమ్మింగ్‌పూల్, అండర్‌గ్రౌండ్ కేబుల్స్‌తో ప్లాట్లను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. సులభ వాయిదాల్లో బ్యాంకు రుణాలను అమ్మకం ధరపై 75 శాతం ఇప్పిస్తున్న ఏకైక సంస్థ పేరం గ్రూప్‌వారేనని ఆయన గర్వంగా చెప్పారు.

దక్షిణ భారతదేశంలో ఒకేసారి 43 వెంచర్లను దిగ్విజయంగా నడుపుచున్న ఏకైక సంస్థ పేరం గ్రూప్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు మహేష్‌బాబు, గాయని మహేష్, మరియు మార్కెటింగ్ హెడ్స్, వినియోగదారులు, క్షేత్ర, కార్యనిర్వాహక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న సంస్థ డైరెక్టర్లు మహేష్‌బాబు, గాయని మహేష్

# ఆదేశాలు వస్తే డీఎస్సీ నిర్వహణకు మేం సిద్ధం

## స్పష్టంచేసిన ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఉదయ్ భాస్కర్



విశాఖ సిటీ : ఏడాదిన్నర కాలంలో 34 నోటిఫికేషన్ల ద్వారా 4వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసినట్టు ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఉదయ్ భాస్కర్ వెల్లడించారు. సోమవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే మరిన్ని నోటిఫికేషన్లు ఇస్తామన్నారు. స్టాటిస్టికల్ ఆఫీసర్స్ మాత్రం ప్రస్తుతం పెండింగ్‌లో ఉందని, అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఫలితాలు త్వరలోనే విడుదల చేయనున్నట్టు స్పష్టం చేశారు. డీఎస్సీ నిర్వహణపై లిఖితపూర్వమైన సమాచారం తమకు లేదని, స్పష్టమైన ఆదేశాలు వస్తే డీఎస్సీ నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# నష్టాల్లో స్టాక్‌మార్కెట్లు

ముంబయి: నేడు దేశీయ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు స్వల్ప లాభనష్టాల మధ్య కదలాడాయి. తర్వాత నష్టాల్లోకి వెళ్లిపోయాయి. బ్యాంకింగ్, ఫార్మా, లోహ రంగ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ఉదయం ఐసీఐసీ బ్యాంకు షేర్లు రెండు శాతం పడిపోయాయి. చివరి గంటలో మార్కెట్లు ఎక్కువగా నష్టపోయాయి.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




# విశాఖ పోర్టుకు ప్రతిష్టాత్మక అవార్డులు



విశాఖ సిటీ : విశాఖ పట్నం పోర్టు ట్రస్ట్ మరో అరుదైన ఘనతను సాధించింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పరిధిలోని పచ్చదనం సుందరీకరణ( గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ ) కార్పొరేషన్ 2017 సంవత్సరానికి గాను ప్రకటించిన గ్రీన్ అవార్డు లో విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ పరిశ్రమల విభాగంలో రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో పాటు వ్యక్తి గత విభాగంలో మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకుంది. చైర్మన్ బంగ్లా గార్డెనింగ్ కు గానూ మొదటి స్థానం డిప్యూటీ చైర్మన్ బంగ్లా గార్డెనింగ్ కు గానూ రెండో స్థానం దక్కించుకుంది.

సాంప్రదాయ ఇంధన వనరుల వినియోగానికి విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ ప్రధాన్యత నిస్తోంది. ఇందులో భాగంగా 10 వేల మేగావాట్ల సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ ను నెలకొల్పింది. దీనిద్వారా ఉత్పత్తి అవుతున్న 15 లక్షల యూనిట్ల విద్యుత్ లో 9 లక్షల యూనిట్లను పోర్టు తన సొంత అవసరాల కోసం వినియోగిస్తోంది. మిగిలినది పవర్ గ్రిడ్ కు అనుసంధానం చేసింది. దీంతో పాటు 10 ఎంఎల్ డి మురుగునీటి శుద్ది కేంద్రం ద్వారా నీటిని శుద్ది చేసే వ్యవస్థను నిర్వహిస్తోంది. దీని ద్వారా శుద్ది చేసిన నీటిని పోర్టులో దుమ్ము లేవకుండా చిలకరించేందుకు వినియోగిస్తోంది.

గ్రీన్ విశాఖ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం పోర్టు ట్రస్టు 1.75 లక్షల మొక్కలను గడచిన మూడేళ్లలో నాటింది. దీంతో పాటు పోర్టు అంతర్గత రోడ్ల మధ్య డివైడర్లపై సుమారు 8 కిలోమీటర్ల మేర పచ్చదనాన్ని అభివృద్ధి చేసింది. ఇందులో కాన్వెంట్ కూడలి, శీలానగర్ కూడలి , వై జంక్షన్, , పిసిఆర్ జంక్షన్, బీ రాంప్, ప్రాంతాల్లో లాండ్ స్కేపింగ్ విధానంలో పచ్చదనాన్ని అభివృద్ది చేసింది.

విమానాశ్రయానికి వెనకవైపున పిసిఆర్ జంక్షన్ నుంచి ఆర్ సిఎల్ జంక్షన్ వరకూ రోడ్డు వెడల్పు లో భాగంగా తొలగించిన 360 మొక్కల సంరక్షణ బాధ్యతను పోర్టు చేపట్టింది.

2018-19, 2019-20 సంవత్సరాలకు గాను అటవీ శాఖతో కలిసి తీర ప్రాంతాన్ని రక్షించేందుకు సుమారు 2.30 కోట్ల రూపాయలతో 2 లక్షల నీడనిచ్చే చెట్లను పెంచేందుకు పోర్టు ప్రణాళికలు రూపొందించింది.









VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com